E-KABURU E-PAPER
# ఈ-కబురు
@ekaburu.com
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
(తేదీ) 25-08-2025 (వారం) సోమవారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com




జరిమానాలు సిద్ధం.. జాగ్రత్త బ్రో! » 3లో

పండగకు రైలు టికెట్ బుక్ చేస్తున్నారా? ఈ చిన్న రూల్‌తో జాగ్ర » 4లో



సుందరి పాత్రపై ట్రోల్స్.. స్పందించిన జాన్వీ కపూర్ » 5లో



క్రైమ్ థ్రిల్లర్.. 1980ల నేపథ్యం » 5లో



ప్రజ్ఞానందకు మరో 'డ్రా' » 6లో



## ఆవిష్కరణల కేంద్రమవ్వాలి

2047 నాటికి 3 ట్రిలియన్‌డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం
ఏఐజీలో జరిగిన 'ఆసియా పసిఫిక్ బయో డిజైన్' సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి



తరువాయి 2లో

# వ్యవస్థల్ని నియంత్రిస్తే ఊరుకోం

- అందరూ చట్టపరిధిలో పని చేయాల్సిందే
- సినీ నిర్మాతలు, దర్శకులతో సీఎం రేవంత్‌రెడ్డి
- అంతర్జాతీయ స్థాయికి వెళ్లిన తెలుగు సినిమా
- ఇలాంటి పరిస్థితుల్లో వివాదాలు ఉండకూడదు
- త్వరలో సినీ కార్మికులను పిలిచి మాట్లాడతా
- స్కిల్ యూనివర్సిటీలో సినీ పరిశ్రమకు అవసరమైన ఏర్పాట్లు చేస్తాం: సీఎం రేవంత్



హైదరాబాద్,ఈ కబురు: సినీ పరిశ్రమలో వ్యక్తులు.. వ్యవస్థలను నియంత్రిస్తామంటే ప్రభుత్వం సహించబోదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అందరూ చట్టపరిధిలో పనిచేయాల్సిందేనని తేల్చిచెప్పారు. తెలుగు సినీ పరిశ్రమను అంతర్జాతీయ స్థాయిలో ఉంచడమే తన ధ్యేయమని చెప్పారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో తెలుగు సినీ నిర్మాతలు, దర్శకులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు పర్యవేక్షణ అవసరమని, ఇండస్ట్రీకి ఏం కావాలనే దానిపై ఒక కొత్త పుస్తకం రాసుకుందామని అన్నారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి సినిమాల చిత్రీకరణ కూడా జరుగుతోందని, తెలుగు సినిమాల చిత్రీకరణ ఎక్కువగా రాష్ట్రంలోనే జరిగేలా చూడాలని సూచించారు. తెలుగు సినిమా పరిశ్రమ అంతర్జాతీయ స్థాయికి వెళ్లిందని, ఇలాంటి పరిస్థితుల్లో ఇండస్ట్రీలో వివాదం ఉండకూడదనే కార్మికుల సమ్మె విషయంలో తాను చొరవ చూపించానని తెలిపారు. త్వరలోనే సినీ పరిశ్రమలోని కార్మికులతోనూ మాట్లాడతానన్నారు. అయితే కార్మికుల పట్ల నిర్మాతలు మానవత్వంతో వ్యవహరించాలని, ఈ విషయంలో సంస్కరణలు అవసరమని సీఎం అభిప్రాయపడ్డారు.కార్మికులు, నిర్మాతలను తమ ప్రభుత్వం కాపాడుకుంటుందని, వారితోపాటు ప్రభుత్వమూ కలిసి ఒక పాలసీ తీసుకువస్తే బాగుంటుందని పేర్కొన్నారు. పరిశ్రమకు కొత్తగా వచ్చేవారిలో నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ అంశాల్లో నైపుణ్యాల పెంపు కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు.

తరువాయి 2లో

## నేడు ఢిల్లీలో
### న్యాయకోవిదులతో సీఎం భేటీ

'స్థానికం'లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల కల్పనకు అనుసరించాల్సిన విధానంపై చర్చ
పాల్గొననున్న భట్టి, ఉత్తమ్
మంత్రుల కమిటీ సమావేశంలో నిర్ణయం



సమావేశంలో మాట్లాడుతున్న భట్టి. పక్కన శ్రీధర్‌బాబు, ఉత్తమ్

తరువాయి 2లో

## చిరాగ్, పెళ్లి చేసుకో!

తేజస్వి సరదా సలహా తనకూ వర్తిస్తుందన్న రాహుల్



» 2లో

## దేశంలోని యువతకు సాధ్యమైనన్ని
### ఉపాధి అవకాశాలు అందించడమే లక్ష్యం

ఈ కబురు: దేశంలోని యువతకు సాధ్యమైనన్ని ఎక్కువ ఉపాధి అవకాశాలను కల్పించడంపైనే ప్రభుత్వం దృష్టి సారించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆదివారం అహ్మదాబాద్‌లో జరిగిన సర్దార్‌ధామ్ ఫేజ్-11లో బాలికల హాస్టల్ ప్రారంభ కార్యక్రమంలో వీడియో లింక్ ద్వారా ప్రసంగించిన ప్రధాని..

తరువాయి 2లో




## ఓట్‌చోరీతోనే బండి సంజయ్ గెలుపు

- » అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ విమర్శించారు.
- » ఓట్‌చోరీతోనే బండి సంజయ్ గెలుపు
- » వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 100 సీట్లు
- » టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్
- » ఓట్‌చోరీతోనే కరీంనగర్‌లో బండి సంజయ్‌కుమార్ గెలుపొందాడని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ

తరువాయి 2లో



## సీఎం రేవంత్‌రెడ్డికి
### ఉప ఎన్నికలకు వెళ్లే దమ్ముందా?



- » పార్టీ మారిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి మళ్లీ గెలవాలి
- » 20 నెలల్లోనే ప్రభుత్వం రూ.2.80 లక్షల కోట్ల అప్పు చేసింది
- » బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపాటు
- » బీఆర్ఎస్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఈ కబురు,మియాపూర్: రాష్ట్రంలో త్వరలోనే అసెంబ్లీ ఉప ఎన్నికలు రానున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వానికి అవే బైబై ఎన్నికలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు దమ్ముంటే తమ పదవులకు రాజీనామా చేసి ఉపఎన్నికల్లో పోటీచేసి గెలవాలని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉప ఎన్నికలకు వెళ్లే దమ్ముందా? అని సవాల్ విసిరారు. మియాపూర్ నరేన్ గార్డెన్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపురం రాజు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.2.80 లక్షల కోట్ల అప్పుచేసి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు గడవకముందే రూ.2.20 లక్షల కోట్ల అప్పుచేసి ఒక్క మంచిపని కూడా చేయలేదని విమర్శించారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్‌ను మహా నగరంగా తీర్చిదిద్దామని చెప్పారు. కరోనా సమయంలో ఏడాదిపాటు ప్రభుత్వానికి ఒక్క రూపాయి కూడా ఆదాయం రాకపోయినా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఆగకుండా కొనసాగించామని తెలిపారు. ఇప్పుడు 20 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పుతో 42 ఫ్లైఓవర్లు, నాలుగు అత్యాధునిక ఆస్పత్రులు, 36 మురుగునీటి శుద్ధి కేంద్రాలు నిర్మించిందని వెల్లడించారు. రేవంత్ ప్రభుత్వం ఒక్క కొత్త వంతెన గానీ మోరీని గానీ నిర్మించిందా?

తరువాయి2లో



## బీసీ బిల్లుపై అమిత్ షాను రిక్వెస్ట్ చేసిన స్పీకర్

» 2లో



మెంపటి ఘటన తరహాలో మరో దారుణం.. భార్యను ముక్కలు చేసి మూసీలో పడేశాడు

» 3లో

## ఆత్మనిర్భర ప్రస్థానంలో గగన్‌యాన్ ఓ అధ్యాయం

» 3లో



మొదటి పేజీ తరువాయి

# సీఎం రేవంత్‌రెడ్డికి ఉప ఎన్నికలకు వెళ్లే దమ్ముందా?



ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపురం రాజు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.2.80 లక్షల కోట్ల అప్పుచేసి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు గడవకముందే రూ.2.20 లక్షల కోట్ల అప్పుచేసి ఒక్క మంచిపని కూడా చేయలేదని విమర్శించారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్‌ను మహా నగరంగా తీర్చిద్దామని చెప్పారు. కరోనా సమయంలో ఏడాదిపాటు ప్రభుత్వానికి ఒక్క రూపాయి కూడా ఆదాయం రాకపోయినా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఆగకుండా కొనసాగించామని తెలిపారు. ఇప్పుడు 20 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పుతో 42 ఫ్లైఓవర్లు, నాలుగు అత్యాధునిక ఆస్పత్రులు, 36 మురుగునీటి శుద్ధి కేంద్రాలు నిర్మించిందని వెల్లడించారు. రేవంత్ ప్రభుత్వం ఒక్క కొత్త వంతెన గానీ మోరీని గానీ నిర్మించిందా? అని ప్రశ్నించారు. హైడ్రా అరాచకంతో హైదరాబాద్ అతలాకుతలం కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన హైడ్రావల్ల హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా కుప్పకూలిందని కేటీఆర్ విమర్శించారు. హైడ్రా అరాచకాలతో నగరమంతా అతలాకుతలమైందని ఆరోపించారు. దుర్గంచెరువులో కాంగ్రెస్ హయాంలో సీఎం రేవంత్‌రెడ్డి అన్న తిరుపతిరెడ్డి అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చే దమ్ము హైడ్రాకు ఉందా? అని సవాల్ చేశారు. పేదల ఇళ్లు కూలగొడుతున్న హైడ్రా.. పెద్దల జోలికి మాత్రం వెళ్లడం లేదని మండిపడ్డారు. 20 నెలల్లో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం సృష్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు తాము ఏ పార్టీలో ఉన్నామో కూడా చెప్పుకోలేకపోతున్నారని, ఒకవేళ బీఆర్ఎస్ పార్టీలో ఉంటే ఈ కార్యక్రమానికి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రోజాదేవి రంగారావు, సింధూ ఆదర్శ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# వ్యవస్థల్ని నియంత్రిస్తే ఊరుకోం



హైదరాబాద్,ఈ కబురు: సినీ పరిశ్రమలో వ్యక్తులు.. వ్యవస్థలను నియంత్రిస్తామంటే ప్రభుత్వం సహించబోదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అందరూ చట్ట పరిధిలో పనిచేయాల్సిందేనని తేల్చిచెప్పారు. తెలుగు సినీ పరిశ్రమను అంతర్జాతీయ స్థాయిలో ఉంచడమే తన ధ్యేయమని చెప్పారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో తెలుగు సినీ నిర్మాతలు, దర్శకులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు పర్యవేక్షణ అవసరమని, ఇండస్ట్రీకి ఏం కావాలనే దానిపై ఒక కొత్త పుస్తకం రాసుకుందామని అన్నారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి సినిమాల చిత్రీకరణ కూడా జరుగుతోందని, తెలుగు సినిమాల చిత్రీకరణ ఎక్కువగా రాష్ట్రంలోనే జరిగేలా చూడాలని సూచించారు. తెలుగు సినిమా పరిశ్రమ అంతర్జాతీయ స్థాయికి వెళ్లిందని, ఇలాంటి పరిస్థితుల్లో ఇండస్ట్రీలో వివాదం ఉండకూడదనే కార్మికుల సమ్మె విషయంలో తాను చొరవ చూపించానని తెలిపారు. త్వరలోనే సినీ పరిశ్రమలోని కార్మికులతోనూ మాట్లాడతానన్నారు. అయితే కార్మికుల పట్ల నిర్మాతలు మానవత్వంతో వ్యవహరించాలని, ఈ విషయంలో సంస్కరణలు అవసరమని సీఎం అభిప్రాయపడ్డారు.కార్మికులు, నిర్మాతలను తమ ప్రభుత్వం కాపాడుకుంటుందని, వారితోపాటు ప్రభుత్వమూ కలిసి ఒక పాలసీ తీసుకువస్తే బాగుంటుందని పేర్కొన్నారు. పరిశ్రమకు కొత్తగా వచ్చేవారిలో నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ అంశాల్లో నైపుణ్యాల పెంపు కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. ఇక సినిమా పరిశ్రమ కోసం స్కిల్ యూనివర్సిటీలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. కాగా, ప్రభుత్వం నుంచి సినీ పరిశ్రమకు పూర్తి సహకారం ఉంటుందని సీఎం చెప్పినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు, నిర్మాతలు అల్లు అరవింద్, డి.సురేష్‌బాబు, జెమిని కిరణ్, స్రవంతి రవికిశోర్, నవీన్ ఎర్నేని తదితరులతోపాటు దర్శకులు త్రివిక్రమ్, బోయపాటి శ్రీనివాస్, సందీప్‌రెడ్డి వంగా, వంశీ పైడిపల్లి, అనిల్ రావిపూడి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఢిల్లీలో న్యాయకోవిదులతో సీఎం భేటీ



ఈ కబురు, హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి అనుసరించాల్సిన విధానంపై చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో ప్రముఖ న్యాయ కోవిదులతో భేటీ కానున్నారు. ఇందుకోసం సీఎంతోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సోమవారం దేశ రాజధానికి వెళ్లనున్నారు. న్యాయకోవిదులతో చర్చించి వారి అభిప్రాయాలను సేకరించాలని ఈ అంశంపై ఏర్పాటైన రాష్ట్ర మంత్రుల కమిటీ నిర్ణయించింది. ఆదివారం సాయంత్రం హైదరాబాద్ ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన కమిటీ సమావేశమై అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డితో చర్చించింది. కమిటీ సభ్యులైన మంత్రులు ఉత్తమ్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. మరో సభ్యుడైన మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్‌లో తన అభిప్రాయాన్ని తెలియజేశారు. న్యాయపరమైన అవరోధాలు లేకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఎలా ముందుకెళ్లాలని మంత్రుల కమిటీ చర్చించింది. రాష్ట్రంలో కులగణన చేపట్టి.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు శాసనసభలో బిల్లును ఆమోదించి గవర్నర్‌కు పంపామని భట్టి వివరించారు. అది గవర్నర్ నుంచి రాష్ట్రపతి వద్దకు వెళ్లిందని.. అక్కడ 5 నెలలుగా పెండింగ్‌లో ఉందన్నారు. మరోవైపు సెప్టెంబరు 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో న్యాయపరమైన వివాదాలు ఏర్పడకుండా రిజర్వేషన్ కల్పించాలంటే ఏం చేయాలో సలహా ఇవ్వాలని అడ్వొకేట్ జనరల్ అభిప్రాయం కోరారు. ఇతర రాష్ట్రాల్లో గతంలో రిజర్వేషన్ల పెంపునకు ఎలాంటి చర్యలు తీసుకున్నారనే కోణంలో ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిసింది. ఈ విషయంలో ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పోటీచేస్తున్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, ప్రముఖ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ తదితరుల అభిప్రాయాన్ని తీసుకోవాలని కమిటీ నిర్ణయించింది.

**గవర్నర్‌లకు గడువుపై రాష్ట్రం తరఫున వాదనలు..**

మరోవైపు బిల్లుల ఆమోదంలో రాష్ట్రపతి, గవర్నర్‌లకు నిర్దిష్ట గడువు ఉండేలా చూడాలని సుప్రీంకోర్టులో ఇప్పటికే కేసు విచారణలో ఉంది. ఆ కేసులో తెలంగాణ తరఫున బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం గురించి ప్రస్తావించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రం తరఫున వాదనలు వినిపించేందుకు న్యాయవాదులను నియమించాలని యోచిస్తోంది. ఈ విషయంపైనా సోమవారం ఢిల్లీలో న్యాయకోవిదులతో రేవంత్‌రెడ్డి, భట్టి, ఉత్తమ్ చర్చించనున్నారు. రిజర్వేషన్ల అంశంపై ఎలా ముందుకెళ్లాలనేది తేలిన తర్వాత ఈ నెల 29న జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి ప్రభుత్వం అధికారికంగా నిర్ణయం తీసుకుంటుందని తెలుస్తోంది. ఈలోగా కాంగ్రెస్ సీనియర్ నేతల కమిటీ కూడా అధ్యయనం చేసి నివేదిక ఇస్తుందని పీసీసీ వర్గాలు తెలిపాయి. అధికారికంగా రిజర్వేషన్ల అమలుకు గట్టి చర్యలు తీసుకునే ఉద్దేశంతోనే మంత్రుల, కాంగ్రెస్ నేతల కమిటీలు అధ్యయనం చేస్తున్నట్లు పార్టీ వర్గాలు వివరించాయి.

# ఆవిష్కరణల కేంద్రమవ్వాలి

ఈ కబురు, హైదరాబాద్: ప్రపంచంలో ప్రస్తుతం అనిశ్చిత పరిస్థితులు కనిపిస్తున్నాయని.. పన్నులు, యుద్ధాలు, వాణిజ్యపరమైన అడ్డంకుల వంటివి ఎదురవుతున్న ఈ తరుణంలో ప్రపంచ అవసరాలకు కావాల్సిన ఆవిష్కరణలకు తెలంగాణ కేంద్రంగా మారాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. లైఫ్‌సైన్సెస్ రంగంలో దేశానికే రాష్ట్రం కేంద్రబిందువుగా ఉందన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో ఆదివారం జరిగిన 'బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్'లో ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు.

**సుల్తాన్‌పూర్‌లో 60కి పైగా దేశీయ, అంతర్జాతీయ కంపెనీలు**

''బయోడిజైన్ ఆవిష్కరణల సదస్సులో పాల్గొనడం ఆనందంగా ఉంది. కృత్రిమ మేధస్సు బయోడిజైన్‌కు మంచి ఉదాహరణ. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ 2047 నినాదంతో ప్రయాణాన్ని ప్రారంభించింది. 2034 నాటికి రాష్ట్రాన్ని ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నాం. 100వ స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించే 2047 నాటికి మన రాష్ట్రం మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థకు చేరుకోవాలనే సంకల్పంతో పనిచేస్తున్నాం. ఫార్మా, బయోటెక్, లైఫ్‌సైన్సెస్, మెడ్‌టెక్ వంటివి హైదరాబాద్‌లో అత్యంత కీలకమైనవి. తయారీరంగం నుంచి ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణను మారుస్తున్నాం. సుల్తాన్‌పూర్‌లో 302 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద వైద్య పరికరాల పార్కును ఏర్పాటు చేశాం. ఇక్కడ పరిశోధన, పరీక్ష, తయారీ కోసం ఉత్తమ మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. 60కి పైగా దేశీయ, అంతర్జాతీయ కంపెనీలు పనిచేస్తున్నాయి. డయాగ్నొస్టిక్ పరికరాలు, ఇమేజింగ్ టెక్నాలజీలు, ఇంప్లాంట్లు, శస్త్రచికిత్స పరికరాలు, డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్‌లో పెట్టుబడులు వస్తున్నాయి. స్థానిక అంకురాలు, ఎంఎస్ఎంఈలు గ్లోబల్ కంపెనీలతో పాటు కలిసి పనిచేస్తున్నాయి.

**కొత్త ఆవిష్కరణలకు ఏఐజీ లాంటి సంస్థలు ముందుకురావాలి**

సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం పరిశోధనలు నిర్వహిస్తున్న డాక్టర్ నాగేశ్వరరెడ్డి సేవలు అభినందనీయం. చాలా ఏళ్లుగా మన మేధస్సుని ఇతర దేశాల ప్రజల కోసం ఉపయోగిస్తున్నాం. ఇప్పుడు మన ప్రజల మంచి కోసం పనిచేయాల్సిన సమయం వచ్చింది. మరిన్ని కొత్త ఆవిష్కరణలు చేసేందుకు ఏఐజీ లాంటి సంస్థలు ముందుకు రావాలి. మా ప్రభుత్వం నుంచి పూర్తిగా సహకరిస్తాం. డేటా గోప్యతను పాటిస్తూనే ఇక్కడ ప్రజల వైద్యసహాయం కోసం అవసరమైన పూర్తి సమాచారం అందజేస్తాం. స్కిల్స్ యూనివర్సిటీ, కార్పొరేషన్లు, విద్యాసంస్థలు, పరిశోధన కేంద్రాలతో అనుసంధానం చేస్తాం. మానవాళిని మరింత ఆరోగ్యంగా మార్చడానికి మనందరం ప్రయత్నం చేద్దాం'' అని సీఎం పేర్కొన్నారు. అంతకుముందు రేవంత్‌రెడ్డి జీవిత ప్రస్థానంపై రూపొందించిన వీడియోను ప్రదర్శించారు. భారత్ బయో డిజైన్ డాక్యుమెంట్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు.

**3040% మంది చిన్నారుల్లో నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ : డాక్టర్ నాగేశ్వరరెడ్డి**

వైద్య రంగంలో ఆవిష్కరణలు రోగికి ఉపయుక్తంగా ఉండాలని డాక్టర్ నాగేశ్వరరెడ్డి అన్నారు. ''ఆసియా పసిఫిక్ బయో డిజైన్ 10వ వార్షిక సదస్సుకు హైదరాబాద్ వేదిక కావడం రాష్ట్రానికి, దేశానికి గర్వకారణం. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా 2030 నాటికి వైద్యరంగ ఆవిష్కరణల్లో మన దేశం స్వయం ప్రతిపత్తి సాధించాలనే దిశగా కేంద్రం రోడ్ మ్యాప్ రూపొందిస్తుండడం వైద్య సాంకేతికతలో గొప్ప ముందడుగు. నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ జబ్బు రోజురోజుకు పెరిగిపోతోంది. 3040 శాతం మంది చిన్నారుల్లో ఇది కనిపిస్తుంది. మేము చేపట్టిన ఎన్‌సీడీ సర్వేలో స్పష్టమైంది. తగిన వ్యాయామం లేకపోవడం వల్లే ఈ సమస్య ఎక్కువగా ఉంది. ఇది ఆందోళనకరం' అని డాక్టర్ నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. కేంద్ర బయోటెక్నాలజీ విభాగానికి చెందిన శాస్త్రవేత్త డాక్టర్ అనామికా గంభీర్ మాట్లాడుతూ దేశీయంగా అనేక రకాల వైద్య పరికరాలను రూపొందించేందుకు వేల సంఖ్యలో అంకురాలను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రాకేశ్ కలపాల, డాక్టర్ జీవీరావు, ఆసియా పసిఫిక్ బయో డిజైన్ కూటమి స్టీరింగ్ చైర్మన్ డాక్టర్ అనురాగ్ మైరాల్‌తో పాటు, దేశవిదేశాల బయో డిజైన్ పరిశోధకులు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

# బీసీ బిల్లుపై అమిత్ షాను రిక్వెస్ట్ చేసిన స్పీకర్



ఈ కబురు : ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్ల బిల్లు సాధించడం కత్తి మీద సాము అయింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించగా.. ఇపుడు ఆ ఇచ్చిన హామీని నిలబెట్టుకుందుకు అనేక తిప్పలు పడుతున్నారు. మరోవైపు హైకోర్టు ఇచ్చిన గడువు సెప్టెంబరు 30 లోపు ముగియగా.. ఆ లోపు బిల్లుకు చట్టబద్ధత కల్పించడానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులతో జాతీయ నాయకులు కూడా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

ఈ క్రమంలో నేడు ఢిల్లీ జరిగిన స్పీకర్ల సదస్సు సందర్భంగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కలిసి, బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రస్తావన తెచ్చారు. తాము అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు ఇంకా కేంద్రం వద్దనే పెండింగ్ లో ఉందని, ఇదే విషయంపై సీఎం రేవంత్ రెడ్డి మిమ్మల్ని ప్రత్యేకంగా కలిసి విన్నవించారని గుర్తు చేసారు. ఈ బిల్లుకు త్వరగా చట్టబద్ధత కల్పించేలా చూడాలని స్పీకర్ అమిత్ షాను రిక్వెస్ట్ చేయగా.. ఈ విషయన్ని తప్పకుండా పరిశీలిస్తామని అమిత్ షా హామీ ఇచ్చారని సమాచారం.

మొదటి పేజీ తరువాయి

# ఓట్‌చోరీతోనే బండి సంజయ్ గెలుపు



కరీంనగర్,ఈ కబురు: ఓట్‌చోరీతోనే కరీంనగర్‌లో బండి సంజయ్‌కుమార్ గెలుపొందాడని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. ఆదివారం గంగాధర మండలంలో కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో కలిసి నిర్వహించిన జనహిత పాదయాత్ర నిర్వహించారు. అనంతరం మధురానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు దొంగోట్లతోనే గెలిచారన్న అనుమానాలు ఉన్నాయన్నారు. రాహుల్‌గాంధీ బయటపెట్టిన ఓటర్ జాబితా చూస్తే స్పష్టమవుతుందన్నారు. లక్షలకుపైగాదొంగ ఓట్లు చేర్చడం, ఒకే అడ్రస్‌పై వందల ఓట్లు, జీరో అడ్రస్‌లపై వేల ఓట్లు ఉన్నాయన్నారు. ఒకే ఎపిక్ నంబర్‌పై వేర్వేరురాష్ట్రాల్లో ఓట్లు ఉండటం ప్రజాస్వామ్యానికి ప్రమాదమన్నారు.

**ఫ ఎన్నికలు వస్తేనే బీజేపీకి దేవుళ్లు గుర్తుకువస్తారు..**

ఎన్నికలు వస్తే బీజేపీకి దేవుళ్లు గుర్తుకు వస్తారని, దేవుళ్లను రాజకీయాల్లోకి లాగడం ఏంటన్నారు. రాముడి అక్షంతలను సైతం రాజకీయాలకు వాడుకుంటున్నారన్నారు. దేవుళ్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ ఏనాడైనా ఓట్లు అడిగిందా అని ప్రశ్నించారు. కులం మతం లేక పోతే బీజేపీ గెలవలేదన్నారు. దేవుడి పేరుతో ఓట్లు అడిగే బిచ్చగాళ్లని, కొండగట్టు అంజన్న పేరుతో బీజేపీ నేతలు ఓట్లు అడుగుతున్నారన్నారు. ఎన్నికలు వస్తే వారికి హిందూ, ముస్లింల కొట్లాట గుర్తుకు వస్తుందని అన్నారు. బండి సంజయ్ బీసీల గురించి ఏనాడైనా మాట్లాడావా అని ప్రశ్నించారు. బీసీల గురించి రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లతో బిల్లును రూపొందించి ఢిల్లీకి పంపిస్తే ఆమోదించడం లేదని విమర్శించారు. బండి సంజయ్ నిజమైన బీసీ నాయకుడు కాదని, బీసీల బిల్లుపై మాట్లాడకుండా ఢిల్లీలో కిషన్‌రెడ్డి అడుగులకు మడుగులు ఒత్తుతున్నాడన్నారు. బండి సంజయ్ బీసీల్లో ఉన్న దేశ్‌ముఖ్ అని విమర్శించారు. బండి సంజయ్ భవిష్యత్ బీసీ తరాలకు ద్రోహం చేస్తున్నాడన్నారు. అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ పార్టీ ఏనాడూ పేదల గురించి ఆలోచించలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే మూడు ముక్కలైందని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల నాటికి పూర్తిగా కనుమరుగవుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో వంద సీట్లతో గెలుపొంది చొప్పదండిలోనే విజయోత్సవ సమావేశం నిర్వహిస్తామన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ పేదల కష్టాలు తెలుసుకోవడానికే పాదయాత్ర చేస్తున్నామన్నారు. పేదల కళ్లలో ఆనందం చూడడమే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. కాంగ్రెస్ నేత వెంకటస్వామి సేవలను గుర్తు చేస్తూ తెలంగాణలో ఆయన పేరుతో తెలియని వారు లేరన్నారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, శాసన సభ్యుడు మేడిపల్లి సత్యం, మక్కాన్‌సింగ్, ప్రభుత్ విప్ ఆదిశ్రీనివాస్, ప్రభుత్వ సలహాదారు హర్కార్ వేణుగోపాల్‌రావు, మాజీ ఎమ్మెల్సీలు జీవన్‌రెడ్డి, భానుప్రసాద్‌రావు, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పార్లమెంట్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు, హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రాంమ్మోహన్, రుద్ర సంతోష్, అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**ఫ చివరి రక్తం బొట్టు వరకు సేవ చేస్తా**
**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

గంగాధర: తన చివరి రక్తంబొట్టు వరకు చొప్పదండి నియోజకవర్గానికి సేవ చేస్తానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. జనహిత పాదయాత్రలో భాగంగా గంగాధర మండలం మధురానగర్‌లో ఏర్పాటు చేసిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో దోచుకున్నదని విమర్శించారు. ఒక్క ఎకరానికైనా కొత్తగా బీఆర్ఎస్ వాళ్లు నీళ్లు ఇవ్వలేదని, ఒకవేళ ఇచ్చి ఉంటే నేలకు ముక్కు రాస్తానని అన్నారు. నారాయణపూర్ ఎత్తు పెంచి సాగు ఆయకట్టు పెంచతామని, కొండగట్టు ఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.

**ఫ ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు దేశంలో మరెక్కడ లేవు...**
**- మాజీ మంత్రి టి జీవన్ రెడ్డి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు దేశంలో మరెక్కడా లేవని మాజీ మంత్రి టి జీవన్‌రెడ్డి అన్నారు. పేదవాడికి పట్టెడు అన్నం పెట్టాలని సన్నబియ్యం ఇస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం దశాబ్దకాలంలో పేదలకు ఒక్క ఇల్లు అయినా కట్టారా అని ప్రశ్నించారు. గృహ నిర్మాణ శాఖ పూర్తిగా నిర్వీర్యం అయిందన్నారు. భారత్ జోడో యాత్ర చేపట్టి రాహుల్‌గాంధీ రెండు రాష్ట్రాల్లో పార్టీని అధికారంలోకి తెచ్చారని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నామన్నారు.

**ఫ బీసీ రిజర్వేన్లు ఇచ్చి తీరుతాం**
**- రాజ్యసభ మాజీ ఎంపీ వి హన్మంతరావు**

బీసీ రిజర్వేషన్ల ఇచ్చి తీరుతామని రాజ్యసభ మాజీ ఎంపీ వి హన్మంతరావు అన్నారు. తనకన్నా పెద్ద రామభక్తుడు ఎవ్వరని ప్రశ్నించారు. దేవుళ్ల పేరిట బీజేపీ నాయకులు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

# చిరాగ్, పెళ్లి చేసుకో!

**తేజస్వి సరదా సలహా తనకూ వర్తిస్తుందన్న రాహుల్**

ఈ కబురు:'ఓటర్ అధికార్ యాత్ర' సభ అనంతరం రాహుల్, ఆర్జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్ పాల్గొన్న మీడియా భేటీ సరదా సన్నివేశాలకు, నవ్వులకు వేదికైంది. కాంగ్రెస్, ఆర్జేడీ మధ్య చిచ్చు పెట్టేందుకు ఎల్జేపీ చీఫ్ చిరాగ్ పాశ్వాన్ ప్రయత్నిస్తున్నారా అన్న ప్రశ్నకు తేజస్వి బదులిస్తూ, ఆయన ఎత్తులను చిత్తు చేస్తానని ధీమా వెలిబుచ్చారు. అయితే, '' చిరాగ్ వయసులో నాకంటే పెద్ద. పెద్దన్నయ్య వంటివాడు. అందుకే తనకు నాదో సలహా. త్వరగా పెళ్లి చేసుకుంటే మంచిది'' అంటూ నవ్వులు పూయించారు. ''నీ ఉచిత సలహాలు నాక్కూడా తగులుతున్నాయి, చూసుకో'' అంటూ రాహుల్ చెణుకులు విసరడంతో అంతా మరోసారి గొల్లుమన్నారు. తేజస్వి అంతటితో ఆగకుండా, 'పెళ్లి చేసుకొమ్మని మా నాన్న(లాలు) కూడా మీకిప్పటికే చాలాసార్లు చెప్పా'రన్నారు. అది నిజమేనని రాహుల్ అంగీకరించారు. ''రెండేళ్లుగా లాలూజీని ఎప్పుడు కలిసినా నా పెళ్లి మాటే ఎత్తుతున్నారు. ఆయన సమక్షంలో ఇంకా నా పెళ్లి చర్చలు జరుగుతున్నాయి'' అంటూ మరోసారి అందరినీ నవ్వించారు. ''రాహుల్ పెళ్లి గురించి ఆయన తల్లి సోనియాగాంధీతో మాట్లాడా. రాహుల్‌ను పెళ్లికొడుకుగా చూడాలని మేమంతా ఆరాటపడుతున్నాం. ఆయన బారాత్‌లో మేం డ్యాన్స్ చేయాల్సిందే'' అని లాలు గతంలో అనడం తెల్సిందే.

**బుల్లెట్ ర్యాలీలో... రాహుల్‌కు ముద్దు**

అరారియాలో బుల్లెట్ ర్యాలీ సందర్భంగా ఓ యువకుడు హఠాత్తుగా దూసుకొచ్చి రాహుల్ ఎడమ భుజంపై ముద్దు పెట్టాడు! జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న రాహుల్‌కు ఓ ఆగంతకుడు అంత సమీపానికి రావడం అందరినీ షాక్‌కు గురిచేసింది. భద్రతాధికారులు అతన్ని దూరంగా నెట్టడమే గాక చేయి కూడా చేసుకున్నారు. అనంతరం ఇంకెవరూ రాహుల్‌ను సమీపించకుండా వలయంగా మారి భద్రత కల్పించారు. అంతకుముందు కూడా ఓ బాలుడు రాహుల్ ర్యాలీగా వెళ్తున్న ఓపెన్ టాప్ కారుపైకి ఎక్కాడు.



# గాజా సిటీపై బాంబుల వర్షం



**64 మంది మృతి**

ఈ కబురు,డెయిర్ అల్‌బలా: గాజా సిటీపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తోంది. వైమానిక దాడులతో పాటు.. ట్యాంకులతోనూ విరుచుకు పడుతోంది. గడచిన 24 గంటల్లో 64 మంది మృతి చెందారని, 300 మందికి గాయాలయ్యాయని హమాస్‌కు చెందిన ఆరోగ్య మంత్రిత్వశాఖ ఆదివారం తెలిపింది. గాజాసిటీ లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్‌కు ఇజ్రాయెల్ 60 వేల మందితో రిజర్వు దళాలను రంగంలోకి దింపింది. మొత్తం గాజాస్ట్రిప్‌ను ఆక్రమించే ఉద్దేశం ఉందని బందీల విడుదలపై హమాస్‌తో పరోక్ష చర్చలు విఫలమైన తర్వాత ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పేర్కొన్న సంగతి తెలిసిందే. యెమెన్ రాజధాని సనాపై ఇజ్రాయెల్ ఆదివారం దాడులు చేసింది. ఓ విద్యుత్కేంద్రం, గ్యాస్ స్టేషన్‌తో పాటు రాజధాని వ్యాప్తంగా వివిధ ప్రాంతాలపై బాంబుల వర్షం కురిపించింది.

# ట్రంప్ అభ్యంతరాలను సీరియస్‌గా తీసుకోండి.. భారత్‌కు నిక్కీ హేలీ సలహా!




ఈ కబురు: రష్యా చమురు కొనుగోళ్లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లేవనెత్తిన ప్రశ్నలను భారత్ సీరియస్‌గా తీసుకోవాలని మరో రిపబ్లికన్ నేత నిక్కీ హేలీ కోరారు. ఈ విషయంలో పరిష్కారం కోసం అమెరికాతో సాధ్యమైనంత త్వరగా చర్చలు జరపాలని సూచించారు. ఈ సమస్యలను అధిగమించేందుకు రెండు దేశాల మధ్య ఉన్న దశాబ్దాల స్నేహం ఉపయోగపడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. అదే సమయంలో చైనాను కౌంటర్ చేయడానికి భారత్‌తో సంబంధాలను మెరుగు పరచుకోవాల్సిన అవసరం యూఎస్‌కు ఎంతైనా ఉందని ఆమె అన్నారు.రష్యా చమురు కొనుగోళ్లపై అభ్యంతరాలు, వాణిజ్యంలో విభేదాలు వంటి సమస్యల పరిష్కారం కోసం ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్, ప్రధాని నరేంద్ర మోదీ కలిసి చర్చించుకోవాలని, అప్పుడే ఈ సమస్యలను పరిష్కారం అవుతాయని నిక్కీ హేలీ అభిప్రాయపడ్డారు. ఈ సమస్యల్లో పడి చైనాను ఎదుర్కోవడం అనే ముఖ్యమైన అంశాన్ని మర్చిపోకూడదన్నారు. అంతర్జాతీయ శక్తిగా ఎదగాలని అనుకుంటున్న చైనాను కట్టడి చేయాలంటే యూఎస్‌కు భారత్ సహకారం తప్పనిసరి అని ఆమె గుర్తుచేశారు.

# విదేశీ వస్తువులను కొనకండి

ఈ కబురు:అహ్మదాబాద్: యువత విదేశీ వస్తువుల మోజును తగ్గించుకోవాలని, ఇంటికి వాటిని తెచ్చుకునే సంస్కృతిని వదిలేయాలని, స్వదేశీ ఉత్పత్తులను ఆదరించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. యువతకు భారీగా ఉద్యోగావకాశాల కల్పనపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. స్వయం సమృద్ధి అనేది నేటి ప్రపంచంలో తప్పనిసరని అభిప్రాయపడ్డారు. యువత దేశీయ ఉత్పత్తులను ఆదరించాలని కోరారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన వీడియో మాధ్యమం ద్వారా ప్రసంగించారు. 'ఆపరేషన్ సిందూర్ ఒక్కటే దేశభక్తికి చిహ్నం కాదు. స్వదేశీ వస్తువులనే విక్రయిస్తామని వ్యాపారులు నిర్ణయం తీసుకోవడంద్వారా దేశభక్తిని చాటుకోవాలి. స్కిల్ ఇండియా ద్వారా కోట్ల మంది యువత నైపుణ్యం కలిగిన మానవ వనరులుగా మారుతున్నారు. ప్రస్తుత ప్రపంచం వృద్ధాప్య సమస్యను ఎదుర్కొంటోంది. చాలా దేశాలకు యువత కావాలి. ప్రపంచం మొత్తానికి యువ మానవ వనరులను అందించగలిగే సత్తా భారత్‌కు ఉంది. మీరు నైపుణ్యం కలిగిన యువత అయితే.. పలు ఉపాధి అవకాశాలున్నాయి. వారు స్వయం సమృద్ధి సాధించగలరు. ఇది వారికి శక్తినిస్తుంది' అని మోదీ పేర్కొన్నారు. 'భారత్ స్వయం సమృద్ధి సాధించాల్సి ఉంది. అంటే దేశీయ ఉత్పత్తులనే వినియోగించాలి. స్వదేశీ ఉద్యమం మన భవిష్యత్తును బలపరుస్తుంది' అని వివరించారు.

# మీర్‌పేట ఘటన తరహాలో మరో దారుణం ..

## భార్యను ముక్కలు చేసి మూసీలో పడేశాడు

**ఈ కబురు,హైదరాబాద్: మీర్‌పేటలో ఆర్మీ మాజీ ఉద్యోగి గురుమూర్తి తన భార్యను అత్యంత క్రూరంగా చంపిన ఘటన మరువక ముందే మరో దారుణం చోటు చేసుకుంది. భార్యను చంపి మృతదేహాన్ని ముక్కలు చేసి మూసీలో పడేసి భర్త మిస్సింగ్ నాటకమాడాడు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి పీఎస్ పరిధిలోని బోడుప్పల్‌లో ఈ దారుణ ఘటన చోటు చేసుకుంది. ఈ కేసు వివరాలను మల్కాజిగిరి డీసీపీ పద్మజ మీడియాకు వివరాలు వెల్లడించారు.**

వికారాబాద్ జిల్లా కామారెడ్డిగూడకు చెందిన స్వాతి (25), మహేందర్ ఏడాదిన్నర క్రితం ప్రేమవివాహం చేసుకొని బోడుప్పల్‌లో నివాసం ఉంటున్నారు. గత కొంతకాలంగా వీరిమధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈనెల 23న సాయంత్రం పథకం ప్రకారం మహేందర్‌రెడ్డి తన భార్య స్వాతిని కొట్టి బెడ్ మీద పడేశాడు. ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్లిన తర్వాత యాక్సా బ్లేడ్‌తో తల, మొండెం, కాళ్లు, చేతులు వేరు చేశాడు. రాత్రి సమయంలో బయట పెట్రోలింగ్ ఉండటంతో ఎవరికీ అనుమానం రాకుండా చిన్న చిన్న కవర్లలో ముక్కలు తీసుకెళ్లి మూసీ నదిలో పడేశాడు. తల ఒకసారి, కాళ్లు ఒకసారి, చేతులు ఒకసారి ఇలా మూడు సార్లు మూసీ వద్దకు వెళ్లి విసిరేశాడు. శవాన్ని మాయం చేసేందుకు అన్ని విధాలా ప్రయత్నించాడు. ఇదంతా కప్పిపుచ్చేందుకు మరదలు చంద్రకళకు ఫోన్ చేసి స్వాతి కనిపించడం లేదని చెప్పాడు. వీళ్లిద్దరు ఎప్పుడూ గొడవ పడుతుంటారనే అనుమానంతో అసలు ఏం జరిగిందో చూడాలని చంద్రకళ ఈవిషయాన్ని దిల్‌సుఖ్‌నగర్లో ఉంటున్న తన మేనమామ గోవర్ధన్‌రెడ్డికి చెప్పింది. మహేందర్‌రెడ్డికి ఇంటికి ఆయన వెళ్లగా అతనికి కూడా తన భార్య స్వాతి కనిపించడం లేదని చెప్పాడు. దీంతో ఇద్దరూ కలిసి శనివారం రాత్రి ఉప్పల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. బోడుప్పల్ బాలాజీహిల్స్ మేడిపల్లి పీఎస్ పరిధిలోకి వస్తుందని ఉప్పల్ పోలీసులు అక్కడికి పంపించారు. ఫిర్యాదు తీసుకునే క్రమంలో మేడిపల్లి పోలీసులు మహేందర్‌రెడ్డిని పలు మార్లు ప్రశ్నించడంతో .. భార్య స్వాతిని చంపింది తానేని నేరం అంగీకరించాడు.కులాంతర వివాహంతో మనస్పర్థలు..

వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫోరెన్సిక్ నిపుణులు, క్లూస్ టీమ్ సాయంతో ఆధారాలు సేకరించారు. ఇవాళ ఉదయం మహేందర్‌రెడ్డి ఇంటికి పోలీసులు వెళ్లి చూసే సరికి కేవలం మొండెం మాత్రమే మిగిలింది. మొండేనికి డీఎన్‌ఏ పరీక్షలు నిర్వహిస్తున్నారు. నిందితుడు పోలీసుల అదుపులోనే ఉన్నాడని, కేసుకు సంబంధించిన సాంకేతిక ఆధారాలన్నీ పకడ్బందీగా సేకరించిన తర్వాత ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామని డీసీపీ తెలిపారు. "జీహెచ్‌ఎంసీ, ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బంది సాయంతో మహిళ శరీర భాగాల కోసం మూసీ నదిలో గాలిస్తున్నాం. కానీ, ఇప్పటి వరకు దొరకలేదు. స్వాతి, మహేందర్‌రెడ్డికి ఏడాదిన్నర క్రితం వివాహం జరిగింది. పెళ్లయిన రెండు నెలల నుంచే వీరిద్దరి మధ్య గొడవలు మొదలయ్యాయి. అప్పుడు కామారెడ్డిగూడలోనే ఉన్నారు. అక్కడ 498(ఎ) కేసు నమోదైంది. తర్వాత పోలీసులు కౌన్సిలింగ్ కూడా ఇచ్చారు. పెద్దల సమక్షంలో రాజీపడ్డారు. ఇంటర్ చదివిన మహేందర్‌రెడ్డి ర్యాపిడో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. స్వాతి కాల్ సెంటర్‌లో జాబ్ చేస్తోంది. ఇప్పటి వరకు జరిగిన దర్యాప్తులో నిందితుడు మహేందర్‌రెడ్డి ఒక్కడేనని తేలింది. స్వాతి హత్య క్షణికావేశంలో జరిగింది కాదు.. గతంలో నాలుగు సార్లు గొడవపడ్డారు. ఇద్దరి కులాలు వేరు కావడంతో ఇరు కుటుంబాలకు చెందిన వారి మధ్య మనస్పర్థలు ఉన్నాయి. దీంతో మహేందర్‌రెడ్డికి అతడి కుటుంబ సభ్యులు ఎవరూ సహకరించలేదు. మేం బాగానే ఉన్నాం..భోజనం చేశామని నిన్న రాత్రి కూడా స్వాతి ఫోన్ నుంచి ఆమె తల్లికి మెసేజ్ పంపాడు. 23వ తేదీ ఉదయం ఇద్దరి మధ్య ఏవిషయంలో గొడవ జరిగిందనేదానిపై ఆరా తీస్తున్నాం. పెళ్లయిన ఏడాదిన్నరలోనే నాలుగు సార్లు కౌన్సెలింగ్‌కు వెళ్లారు'' అని డీసీపీ వివరించారు.

మీర్‌పేట ఘటన గుర్తుందా?

మీర్‌పేట పరిధి జిల్లెలగూడ న్యూవెంకటేశ్వరనగర్ కాలనీలో ఉండే మాజీ ఆర్మీ ఉద్యోగి గురుమూర్తి ఈ ఏడాది జనవరిలో తన భార్య వెంకట మాధవిని అత్యంత కిరాతకంగా హతమార్చాడు. భార్యను చంపి హ్యాక్సా బ్లేడుతో తలను వేరుచేసి మొండేన్ని మూడు ముక్కలు చేశాడు. ఆ తర్వాత బకెట్‌లో వేడినీటిలో ముక్కల్ని ఉడికించిన తర్వాత మళ్లీ పెద్ద స్టవ్ మీద కాల్చాడు. ఈ క్రమంలో ముక్కలు మాంసం ముద్దలుగా మారిపోయాయి. ఆ తర్వాత మిక్సీలో వేసి పొడిచేసి బకెట్‌లో తీసుకెళ్ళి జిల్లెల్లగూడ చెరువులో పోశాడు. అప్పట్లో ఈ ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది.



# జరిమానాలు సిద్ధం.. జాగ్రత్త బ్రో!

- పర్యాటకులు నిబంధనలు పాటించాలంటున్న ఇటలీ
- లేదంటే భారీ వడ్డింపులు తప్పవంటూ హెచ్చరిక
- స్థానికుల ఫిర్యాదుతో తాజా నిర్ణయం

వెనీస్: తమ దేశంలో విహారయాత్రకు వచ్చే పర్యాటకులు నిబంధనల పక్కా పాటించాలని ఇటలీ తాజాగా స్పష్టం చేసింది. లేదంటే భారీ మొత్తంలో జరిమానాలు ఎదుర్కోవలసి వస్తుందని పేర్కొంటోంది. ప్రపంచంలో పర్యాటకులు ఎక్కువగా వెళ్లే దేశాల్లో ఇటలీ ఒక్కటి. ముఖ్యంగా అక్కడి వెనీస్ నగరాన్ని చూసేందుకు ఆసక్తి చూపుతుంటారు. అయితే, చెత్త, చెదారం ఎక్కడపడితే అక్కడ పడేసే..విచ్చలవిడిగా ప్రవర్తించే పర్యాటకుల తీరుపై స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉంటున్నారు. అధికారులకు పెద్ద ఎత్తున ఫిర్యాదులూ చేశారు. దీంతో స్థానిక ప్రభుత్వ అధికారులు కఠిన నిర్ణయం తీసుకున్నారు. పర్యాటకులు నిబంధనలు ఉల్లంఘిస్తే దాదాపు రూ.35వేల వరకు జరిమానా విధిస్తామని పేర్కొన్నారు. ..పర్యాటక ప్రాంతాల్లో నేలపై కూర్చొని తినడం, తాగడం చేస్తే 100200 యూరోలు (రూ.10వేల నుంచి రూ.20వేల వరకు)

నగరంలోని కాలువల్లో స్నానం, డైవింగ్, స్విమ్మింగ్ చేస్తే 350 యూరోలు (సుమారు రూ. 35వేలు)

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం, ఉమ్మివేయడం చేస్తే 350 యూరోలు (సుమారు రూ. 35వేలు)బహిరంగ ప్రదేశాల్లో చొక్కా/టాప్ విప్పేసి తిరగడం, స్విమ్ సూట్ ధరించడం చేస్తే 250 యూరోలు (సుమారు రూ.25వేలు) జరిమానా విధించనున్నట్లు వెనీస్ అధికారులు తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ.. స్థానికులను ఇబ్బంది పెట్టకుండా ప్రవర్తించాలని పర్యాటకులను స్థానిక ప్రభుత్వం కోరుతోంది. పోర్చుగల్, స్పెయిన్‌లో రూ.లక్షల్లో..ఇటలీలోనే కాదు..పోర్చుగల్, స్పెయిన్ దేశాలు కూడా నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.లక్షల్లో జరిమానా విధిస్తున్నాయి. పోర్చుగల్‌లోని అల్బుఫీరా నగరంలో బీచ్‌లో కాకుండా బయట స్విమ్‌సూట్‌లో కనిపిస్తే రూ.1.50లక్షలకు పైగా జరిమానా విధిస్తోంది. స్పెయిన్‌లోని బలియరిక్ ఐలాండ్స్‌లో బహిరంగ ప్రాంతాల్లో మద్యం సేవిస్తే రూ.3 లక్షలకుపైగా జరిమానా పడుతుంది.అరుణ ఫోన్లలో అసలు గుట్టు!అరుణ ఫోన్లలో అసలు గుట్టు!సిద్ధమవుతున్న 'అస్త్రం'సిద్ధమవుతున్న 'అస్త్రం'
పదో తరగతిలో పెళ్లి... ఇప్పుడు స్కూల్ అసిస్టెంట్!పదో తరగతిలో పెళ్లి... ఇప్పుడు స్కూల్ అసిస్టెంట్!అక్కాచెల్లెళ్లు... ప్రభుత్వోద్యోగులు!అక్కాచెల్లెళ్లు... ప్రభుత్వోద్యోగులు!
మీర్‌పేట ఘటన తరహాలో మరో దారుణం .. భార్యను ముక్కలు చేసి మూసీలో పడేశాడు
మీర్‌పేట ఘటన తరహాలో మరో దారుణం .. భార్యను ముక్కలు చేసి మూసీలో పడేశాడు
గణేశ్ మండపం ఏర్పాటు చేస్తున్నారా?ఈ నిబంధనలు తప్పనిసరి..గణేశ్ మండపం ఏర్పాటు చేస్తున్నారా?ఈ నిబంధనలు తప్పనిసరి..
'ఆ సూచన నాకూ వర్తిస్తుంది'.. పెళ్లిపై రాహుల్ గాంధీ సరదా వ్యాఖ్యలు'ఆ సూచన నాకూ వర్తిస్తుంది'.. పెళ్లిపై రాహుల్ గాంధీ సరదా వ్యాఖ్యలు
బాపట్ల జిల్లాలో భారీ చోరీ.. కంటెయినర్ నుంచి 255 ల్యాప్‌టాప్‌లు మాయం!బాపట్ల జిల్లాలో భారీ చోరీ.. కంటెయినర్ నుంచి 255 ల్యాప్‌టాప్‌లు మాయం!



ఈ కబురు.నెట్‌లో కనిపించే వ్యాపార ప్రకటనలు వివిధ దేశాల్లోని వ్యాపారస్తులు, సంస్థల నుంచి వస్తాయి. కొన్ని ప్రకటనలు పాఠకుల అభిరుచిననుసరించి కృత్రిమ మేధస్సుతో పంపబడతాయి. పాఠకులు తగిన జాగ్రత్త వహించి, ఉత్పత్తులు లేదా సేవల గురించి సముచిత విచారణ చేసి కొనుగోలు చేయాలి. ఆయా ఉత్పత్తులు / సేవల నాణ్యత లేదా లోపాలకు ఈనాడు యాజమాన్యం బాధ్యత వహించదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకి తావు లేదు.

మరిన్ని
అమెరికా డిమాండ్లకు తలొగ్గం ఖమేనీఅమెరికా డిమాండ్లకు తలొగ్గం ఖమేనీ
తమను లొంగదీసుకోవడానికి అమెరికా ప్రయత్నాలు చేస్తోందని, దీనిని కలిసి కట్టుగా ఎదుర్కోవాలని భాగస్వామ్య పక్షాలకు పిలుపునిచ్చారు.
విహారయాత్రకి ఇటలీ వెళ్తున్నారా? భారీ జరిమానాలతో జాగ్రత్త!విహారయాత్రకి ఇటలీ వెళ్తున్నారా? భారీ జరిమానాలతో జాగ్రత్త!

నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు విధించడం సహజమే కానీ, ఈ సారి విహారయాత్రకు ఇటలీ వెళ్లాలనుకునే వారు ఇంకాస్త జాగ్రత్త ఉండటం మేలు.

జిల్లా వార్తలుఆంధ్రప్రదేశ్తెలంగాణ
తాజా వార్తలు
అమెరికా డిమాండ్లకు తలొగ్గం ఖమేనీఅమెరికా డిమాండ్లకు తలొగ్గం ఖమేనీ
బాలయ్య సినీ ప్రయాణం.. దేశ చలనచిత్ర చరిత్రలో సువర్ణాధ్యాయం: సీఎం చంద్రబాబుబాలయ్య సినీ ప్రయాణం.. దేశ చలనచిత్ర చరిత్రలో సువర్ణాధ్యాయం: సీఎం చంద్రబాబు
'ఆ సూచన నాకూ వర్తిస్తుంది'.. పెళ్లిపై రాహుల్ గాంధీ సరదా వ్యాఖ్యలు'ఆ సూచన నాకూ వర్తిస్తుంది'.. పెళ్లిపై రాహుల్ గాంధీ సరదా వ్యాఖ్యలు
ఇంగ్లీష్ అంటే భయం.. అందుకే లాస్ట్ బెంచ్‌లో కూర్చొనే వాడిని: విజయ్ శర్మఇంగ్లీష్ అంటే భయం.. అందుకే లాస్ట్ బెంచ్‌లో కూర్చొనే వాడిని: విజయ్ శర్మ
విహారయాత్రకి ఇటలీ వెళ్తున్నారా? భారీ జరిమానాలతో జాగ్రత్త!విహారయాత్రకి ఇటలీ వెళ్తున్నారా? భారీ జరిమానాలతో జాగ్రత్త!
కొత్త పాత్రలో మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీకొత్త పాత్రలో మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ
మరిన్ని

**సుఖీభవ**

**సెప్సిస్ చికిత్సకు 'కొత్త యాంటీబాడీ'**

**సెప్సిస్ చికిత్సకు 'కొత్త యాంటీబాడీ'**

**మరిన్ని**

**చదువు**

**జనరేటివ్.. ఏజెంటిక్ ఏఐ భేదాలు**

**జనరేటివ్.. ఏజెంటిక్ ఏఐ భేదాలు**

**మరిన్ని**

# ఎగిరి వెళ్లే శవపేటికలు



**శత్రువులపై ఆత్మాహుతిదాడులకు మిగ్-21 విమానాలు**

**డీకమిషన్ చేస్తున్న మిగ్-21లను కమికాజే డ్రోన్లుగా మార్చే యోచన?**

**టార్గెట్ డ్రోన్లుగా.. శత్రు రేడార్లను మభ్యపెట్టే విమానాలుగా వాడకం!**

**గూఢచర్యానికి ఉపయోగించే ప్రతిపాదనలపై విస్తృత చర్చ**

న్యూఢిల్లీ, ఈ కబురు: భారత వైమానిక దళానికి దాదాపు ఆరు దశాబ్దాలపాటు సేవలందించిన యుద్ధ విమానాలు.. ఎగిరే శవపేటికలుగా పేరొందిన మిగ్ 21లకు ఈ ఏడాది సెప్టెంబరుకల్లా పూర్తిగా సెలవు ప్రకటించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే! వాటి స్థానాన్ని స్వదేశీ తేజస్ ఎల్‌సీఏ మార్క్1ఏ విమానాలతో భర్తీ చేసేందుకు ఐఏఎఫ్ సిద్ధమైంది. అయితే.. మిగ్ 21లకు పూర్తిగా వీడ్కోలు పలకడం వల్ల వాయుసేనకు యుద్ధవిమానాల కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో.. డీకమిషన్ చేసిన మిగ్ 21లను ఆత్మాహుతి డ్రోన్లుగా, శత్రు రేడార్లను మభ్యపెట్టే విమానాలుగా.. గూఢచర్యానికి.. ఇలా ఇతరత్రా రకరకాల మార్గాల్లో వినియోగించుకునే ప్రతిపాదనలపై చర్చలు జరుగుతున్నట్టు సమాచారం.టార్గెట్ డ్రోన్లు: పైలట్ రహిత మిగ్21లను ఏరియల్ టార్గెట్లుగా వినియోగించడం. అంటే.. ఎయిర్‌టుఎయిర్, సర్ఫేస్‌టుఎయిర్ మిస్సైళ్లను పరీక్షించడానికి హైస్పీడ్ టార్గెట్లు అవసరం అవుతాయి. అలాంటి టార్గెట్లుగా మానవరహిత మిగ్21లను ఉపయోగించాలనే ప్రతిపాదన ఇది. ఒక్కమాటలో చెప్పాలంటే.. మన క్షిపణుల సామర్థ్యాన్ని పరీక్షించుకునేందుకు ఈ మిగ్21లు ప్రాక్టీస్‌గా ఉపయోగపడతాయన్నమాట.కంబాట్ డ్రోన్లు: మిగ్21 బైసన్‌లను 'కంబాట్ ఎయిర్ టీమింగ్ సిస్టమ్ (క్యాట్స్)' ప్రోగ్రామ్ కింద కంబాట్ డ్రోన్లుగా మార్చడం. ఇవి మానవ రహిత యుద్ధవిమానాలుగా పనిచేస్తాయి. హైరిస్క్ మిషన్స్‌లో వీటిని ముందుగా పంపి.. శత్రు రేడార్లు, క్షిపణి రక్షణ వ్యవస్థలు యాక్టివేట్ అయ్యేలా చేస్తారు. ఆ తర్వాత మన యుద్ధవిమానాలు దాడులు చేసి ఆయా రేడార్లు, క్షిపణి రక్షణ వ్యవస్థలను నాశనం చేస్తాయి. అమెరికా ఇప్పటికే పాత ఎఫ్16లను క్యూఎఫ్16టార్గెట్ డ్రోన్లుగా మార్చి వాడుతోంది. చైనా, రష్యా కూడా పాత యుద్ధవిమానాలను ఇదే తరహాలో వినియోగిస్తున్నట్లు సమాచారం. కమ్యూనికేషన్ రిలే టవర్: శత్రుస్థావరాలు ఉండే ప్రాంతాల్లో సురక్షిత కమ్యూనికేషన్ కోసం.. మిగ్21లను ఎగిరే సమాచార ప్రసార టవర్లుగా ఉపయోగించుకునే ప్రతిపాదన ఇదికమికాజే స్ట్రైక్ రోల్: మానవ రహిత మిగ్ 21లో భారీగా పేలుడు పదార్థాలు నింపి ఆత్మాహుతి డ్రోన్‌గా మార్చి నేరుగా శత్రులక్ష్యాలపై ప్రయోగించడం. అంటే.. ఈ విధానంలో ప్రయోగించిన విమానం ఇక తిరిగి రాదు. దాడి చేసి పేలిపోతుంది. శత్రువుల రేడార్ కేంద్రాలు, క్షిపణి రక్షణ వ్యవస్థలు, రన్‌వేలపై వీటిని ప్రయోగిస్తారు. దీనివల్ల మనం కోల్పోయేది.. కాలంచెల్లిన పాత మిగ్ విమానాలను మాత్రమే.గూఢచర్యానికి: మిగ్ 21లకు అత్యంత అధునాతనమైన సెన్సర్లను అమర్చి అత్యంత ప్రమాదకరమైన ప్రాంతాల్లో గూఢచర్యానికి పంపొచ్చు. పగలు, రాత్రి శత్రువుల కదలికలను గమనించడానికి.. మేఘాలు, పొగమంచు ఉన్నప్పుడు కూడా భూభాగాన్ని మ్యాప్ చేయడానికి, శత్రువుల సమాచారప్రసారాన్ని పసిగట్టడానికి, శత్రువుల ఎలక్ట్రానిక్ వ్యవస్థలు ఎక్కడున్నాయో గుర్తించడానికి ఉపయోగించవచ్చు. ప్రస్తుతం మనం హెరాన్, రుస్తుం2 వంటి యూఏవీలను గూఢచర్యానికి వాడుతున్నాం. కానీ.. మిగ్21లు వేగంలో వాటికన్నా చాలా మెరుగైనవి. ఎక్కువ పేలోడ్‌ను మోసుకెళ్లగలవు. స్టెల్త్ సామర్థ్యం లేకపోయినా.. వేగంతో తప్పించుకోగలవు.

అందుకే ఆ పేరు

1963లో తొలిసారి భారత వైమానిక దళం అమ్ములపొదిలో చేరిన మిగ్21లు దరిమిలా పలు యుద్ధాల్లో సత్తా చాటాయి. ఒక దశలో ఐఏఎఫ్ వద్ద 850కి పైగా మిగ్21లు ఉన్నాయి. కానీ, ఈ విమానాలు తరచూ కూలిపోవడం వల్ల దాదాపు 200 మంది పైలట్లు చనిపోయారు. పలువురు పౌరులు కూడా ప్రాణాలు కోల్పోయారు. భారత వాయుసేన విమానాల్లో అత్యధికంగా కూలిపోయినవి ఇవే అందుకే వీటికి ఎగిరే శవపేటికలనే పేరు వచ్చింది.

నాలుగు ఎఫ్86లు వర్సెస్ మిగ్21

మిగ్21లకు 'ఎగిరే శవపేటికలు', 'విడో మేకర్స్' అనే పేర్లున్నాయిగానీ.. తామెప్పుడూ వాటిని అలా చూడలేదని, వాటి సామర్థ్యం ఏమిటో తమకు తెలుసని ఎయిర్ మార్షల్ (రిటైర్డ్) పృథ్వీసింగ్ బ్రార్ (86) వంటివారు చెబుతున్నారు. 1971 యుద్ధ సమయంలో పాకిస్థాన్ ఎయిర్‌బేస్‌లపై బాంబుల వర్షం కురిపించడంలో మిగ్21లదే కీలకపాత్ర అని ఆయన గుర్తుచేశారు. అప్పట్లో తాను స్వయంగా మిగ్21లో వెళ్లి పాకిస్థాన్‌లోని రఫికుల్ ఎయిర్‌బేస్‌పై 500 కిలోల బాంబులు రెండింటిని జారవిడిచి.. తిరిగి వస్తుండగా అమెరికాకు చెందిన నాలుగు ఎఫ్86లు తనను వెంబడించాయని చెప్పారు. "నా మిగ్21ను పూర్తివేగంతో నడిపాను. దీంతో పాక్ విమానాలు (మిగ్21 వేగంతో సరితూగలేక) నన్ను వదిలేశాయి'' అని ఆయన వివరించారు.

# ఆత్మనిర్భర ప్రస్థానంలో గగన్‌యాన్ ఓ అధ్యాయం

ఈ కబురు:దిల్లీ: భారత్ చేపట్టబోయే మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్.. 'ఆత్మనిర్భర్ భారత్' సాధన దిశగా చేపడుతున్న ప్రయాణంలో కొత్త అధ్యాయమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆ యాత్ర కోసం ఎంపికైన శుభాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములను దేశ ఆణిముత్యాలుగా, మార్గదర్శకులుగా అభివర్ణించారు. ఆదివారం ఇక్కడ వైమానిక దళం ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన నలుగురు వ్యోమగాములను సత్కరించారు. యాక్సియం4 మిషన్‌లో భాగంగా శుక్లా.. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) విజయవంతంగా వెళ్లి వచ్చిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. "అంతరిక్షాన్ని పరిశోధన రంగంగానే కాకుండా ఆర్థిక వ్యవస్థ, భద్రత, ఇంధనం, మానవాళి భవితగా కూడా చూస్తున్నాం'' అని పేర్కొన్నారు. చంద్రుడి నుంచి అంగారకుడి వరకూ భారత ఉనికిని చాటామన్నారు. గగన్‌యాన్ వంటి మిషన్లకు దేశం పూర్తి సన్నద్ధతతో ఉందని చెప్పారు. ప్రపంచంలోని అగ్రశ్రేణి రోదసి శక్తుల సరసన మన దేశం నిలుస్తుందన్నారు. వ్యోమగాముల శిక్షణలో బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఏరోస్పేస్ మెడిసిన్ సంస్థ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. రెండున్నరేళ్ల శిక్షణను రెండున్నర నెలల్లోనే శుక్లా పూర్తి చేసుకున్నారని, ఇది భారతీయుల అంకితభావం, పట్టుదలకు నిదర్శనమన్నారు. మన దేశం నుంచి అంతరిక్షంలోకి వెళ్లి.. పెసలు, మెంతులు వంటి వాటిని పండిస్తారని తానెప్పుడూ ఊహించలేదని చెప్పారు. వ్యవసాయ ఆధారిత దేశమైన భారత్‌కు చెందిన శుభాంశు అంతరిక్షంలో రైతుగా మారారని అన్నారు.

2027లో చేపట్టబోయే గగన్‌యాన్ కింద ముగ్గురు వ్యోమగాములను 400 కిలోమీటర్ల ఎత్తులోని కక్ష్యలోకి భారత్ పంపబోతోంది. దీనికోసం శుక్లా, ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అజీత్ కృష్ణన్, అంగద్ ప్రతాప్‌లు ఎంపికైన సంగతి తెలిసిందే. గగన్‌యాత్రికుల సత్కార కార్యక్రమం సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తున్న శుభాంశు శుక్లా

ఇదిగో హైదరాబాద్..

భారత వాయుసేన నేర్పిన మెలకువల వల్లే తాను అంతరిక్ష యాత్రకు వెళ్లగలిగానని ఈ కార్యక్రమంలో శుభాంశు శుక్లా పేర్కొన్నారు. తన జీవితంలో ముఖ్యమైన గురువులు ఐఏఎఫ్, కాక్‌పిట్ మాత్రమేనన్నారు. భారత్ చేపట్టనున్న గగన్‌యాన్ ప్రాజెక్టుపై ప్రపంచం మొత్తం ఆసక్తి కనబరుస్తోందని.. చాలామంది శాస్త్రవేత్తలు ఇందులో భాగం కావడానికి ఆసక్తి చూపిస్తున్నారన్నారు. అంతరిక్షం నుంచి భారత్ అందంగా కనిపించిందని



# దేశంలోని యువతకు సాధ్యమైనన్ని ఉపాధి అవకాశాలు అందించడమే లక్ష్యం

ఈ కబురు: దేశంలోని యువతకు సాధ్యమైనన్ని ఎక్కువ ఉపాధి అవకాశాలను కల్పించడంపైనే ప్రభుత్వం దృష్టిసారించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఆదివారం అహ్మదాబాద్‌లో జరిగిన సర్దార్‌ధామ్ ఫేజ్ 11లో బాలికల హాస్టల్ ప్రారంభ కార్యక్రమంలో వీడియో లింక్ ద్వారా ప్రసంగించిన ప్రధాని.. స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించడం ద్వారా దేశం స్వావలంబన సాధించడానికి చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాలని ఆయన యువతకు విజ్ఞప్తి చేశారు. స్కిల్ ఇండియా మిషన్‌ను ప్రారంభించాం. దీని కింద కోట్లాది మంది యువతను వివిధ రంగాలలో నైపుణ్యం కలిగిన మానవశక్తిగా తయారు చేస్తున్నాం. ప్రస్తుతం ప్రపంచంలోని అనేక దేశాలు వృద్ధాప్య సమస్యలను ఎదుర్కొంటున్నాయి. వాటికి యువత అవసరం, భారత్ ప్రపంచానికి యువతను అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇలాంటి తరుణంలో మనదేశ యువత నైపుణ్యం కలిగి ఉంటే, వారికి అనేక ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా దేశంలోని ఆడబిడ్డలు తమ పురోగతి ద్వారా సమాజానికి అందిస్తున్న సహకారాన్ని ఆయన ప్రశంసించారు. కేంద్ర ప్రభుత్వం కొత్త జాతీయ విద్యా విధానం ద్వారా విద్యా వ్యవస్థలో అనేక మార్పులను ప్రవేశపెట్టిందని, అందులో నైపుణ్యానికి అధిక ప్రాధాన్యతనిచ్చిందని అన్నారు. స్టార్టప్ ఇండియా, ముద్ర యోజన ద్వారా యువతకు సాధ్యమైనన్ని ఉపాధి అవకాశాలను కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్టు ప్రధాని మోడీ పేర్కొన్నారు.: దేశంలోని యువతకు సాధ్యమైనన్ని ఎక్కువ ఉపాధి అవకాశాలను కల్పించడంపైనే ప్రభుత్వం దృష్టిసారించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఆదివారం అహ్మదాబాద్‌లో జరిగిన సర్దార్‌ధామ్ ఫేజ్ 11లో బాలికల హాస్టల్ ప్రారంభ కార్యక్రమంలో వీడియో లింక్ ద్వారా ప్రసంగించిన ప్రధాని.. స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించడం ద్వారా దేశం స్వావలంబన సాధించడానికి చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాలని ఆయన యువతకు విజ్ఞప్తి చేశారు. స్కిల్ ఇండియా మిషన్‌ను ప్రారంభించాం. దీని కింద కోట్లాది మంది యువతను వివిధ రంగాలలో నైపుణ్యం కలిగిన మానవశక్తిగా తయారు చేస్తున్నాం. ప్రస్తుతం ప్రపంచంలోని అనేక దేశాలు వృద్ధాప్య సమస్యలను ఎదుర్కొంటున్నాయి. వాటికి యువత అవసరం, భారత్ ప్రపంచానికి యువతను అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇలాంటి తరుణంలో మనదేశ యువత నైపుణ్యం కలిగి ఉంటే, వారికి అనేక ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా దేశంలోని ఆడబిడ్డలు తమ పురోగతి ద్వారా సమాజానికి అందిస్తున్న సహకారాన్ని ఆయన ప్రశంసించారు. కేంద్ర ప్రభుత్వం కొత్త జాతీయ విద్యా విధానం ద్వారా విద్యా వ్యవస్థలో అనేక మార్పులను ప్రవేశపెట్టిందని, అందులో నైపుణ్యానికి అధిక ప్రాధాన్యతనిచ్చిందని అన్నారు. స్టార్టప్ ఇండియా, ముద్ర యోజన ద్వారా యువతకు సాధ్యమైనన్ని ఉపాధి అవకాశాలను కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్టు ప్రధాని మోడీ పేర్కొన్నారు.



# భక్తి ప్లస్ టెక్ కాంబోలో.. గణపయ్యకు టెక్నో హారం!

**ఈసారి గణపయ్యకు టెక్ టచ్‌తో స్వాగతం చెప్పారంటే, ఇక మీ పండుగ వాతావరణం భక్తి ప్లస్ టెక్ కాంబోలో డబుల్ ఆనందంతో మెరిసిపోతుంది.**



వీఆర్ గణపయ్యతో రద్దీకి గుడ్‌బై!
వినాయక చతుర్థి రాగానే ముంబయి లాల్‌బాగ్చా రాజా ముందు కనిపించే రద్దీ మాటల్లో చెప్పలేనిది. కాని.. ఇప్పుడు బయట అడుగు పెట్టకుండానే, మీ లివింగ్‌రూమ్‌లో కూర్చొని ఆ భవ్య దర్శనాన్ని ఆస్వాదించవచ్చు. అదే ఈ 'లాల్‌బాగ్ 360' వీఆర్ దర్శనం. ఒక్క యాప్‌తో మీ హాల్లో కూర్చునే పూజా గంటలు, పూజారుల మంత్రోచ్ఛారణ, మండప అలంకారాలు అన్నీ కళ్ల-ముందే ప్రత్యక్షం అవుతాయి. ఎడమ వైపు తిప్పితే పూలతో అలంకరించిన మండపం, కుడివైపు తిప్పితే గణపయ్య పాదాల వద్ద నమస్కరిస్తున్న భక్తులు అన్నీ నిజంగానే అక్కడ ఉన్నట్టు అనిపిస్తాయి.

ఇదే విధంగా 'గణేశ్ వీఆర్', 'విజయవిధి వర్చువల్ దర్శనం' లాంటి యాప్‌లు కూడా 360 డిగ్రీల వీడియోలతో పండుగ వాతావరణాన్ని ఇంటికే తీసుకొస్తున్నాయి. వాడటం కూడా చాలా సులభం. మీ ఫోన్ లేదా స్మార్ట్ టీవీలో యాప్ డౌన్‌లోడ్ చేసి, హెడ్‌సెట్ లేదా మానిటర్లో ఫుల్‌స్క్రీన్‌లో ఆన్ చేస్తే సరిపోతుంది. లైవ్ టైమింగ్స్, లింకులు అధికారిక వెబ్‌సైట్‌లో దొరుకుతాయి.

**ఒకే టచ్‌తో భక్తి ప్లస్ డీజే మోడ్!**
గణేష్ మండపం అంటే వెలుగుల వేదిక! అయితే, ఇప్పుడు తీగలు, ప్లగ్‌లు, స్విచ్‌లతో ఇబ్బంది పడే రోజులు పోయాయి. ఒక వైఫై ఎల్‌ఈడీ బల్బు పెట్టేస్తే చాలు. మీ మండపం క్షణాల్లో 'సినిమా సెట్'లా మెరిసిపోతుంది. ఉదయం పూజ సమయానికి పసుపు వెలుగు, మధ్యాహ్నం భక్తులు రాగానే ప్రకాశించే తెలుపు వెలుగు, రాత్రి డీజే బీట్ పడగానే గ్రీన్ , బ్లూ, రెడ్ ఫ్లాష్‌లతో మండపం ఫుల్ పార్టీ మూడ్‌లోకి మారిపోతుంది. ఇవన్నీ కేవలం ఫోన్ టచ్‌తోనే! 'అలెక్సా, డివోషనల్ మోడ్ ఆన్' అంటే పసుపు, ఎరుపు కాంబినేషన్ రెడీ. వాడటం కూడా సింపుల్. బల్బు పెట్టి, యాప్ డౌన్‌లోడ్ చేసి, వైఫై కనెక్ట్ చేస్తే సరిపోతుంది. టైమింగ్ సెట్ చేసి, పూజ సమయానికి ఆటోమేటిక్‌గా వెలుగులు వెలిగేలా చేసుకోవచ్చు. విప్రో, ఫిలిప్స్, హెవెల్స్ లాంటి బ్రాండ్లు మంచి ఆప్షన్లు ఇస్తున్నాయి. ఒక్క బల్బు ధర రూ. 600 నుంచి మొదలవుతుంది.

**ఒక్క బాక్స్‌లో మొత్తం పండుగ!**
వినాయక చవితి దగ్గర పడుతుంటే, ఇంట్లో అందరికీ ఒకటే టెన్షన్, పూజ సామగ్రిని సర్దుకోవాలి, పత్రి తెప్పించాలి, విగ్రహం తీసుకురావాలి. వీటన్నిటికీ చివరి నిమిషంలో టెన్షన్.. టెన్షన్! కాని, ఈసారి అంతా ఈజీ! 'ఆరాధ్య గణేశ్ చతుర్థి సంపూర్ణ పూజా కిట్' చేతిలో ఉంటే చాలు, మీ పండుగ ఏ లోటు లేకుండా చక్కగా పూర్తవుతుంది.
ఒక్క బాక్స్‌లోనే పన్నెండు అంగుళాల మట్టి గణపయ్య, ఇరవై-ఒక్క రకాల పవిత్ర పత్రి, ఒక చెక్క పాలవెల్లి సహా పూజకు కావాల్సినవన్నీ సిద్ధంగా లభిస్తాయి. కేవలం పూలు, పండ్లు, నైవేద్యం బాధ్యత మాత్రమే మీది! ఎవరైనా పూజ విధానం మరచిపోయారా? టెన్షన్ లేదు, చిన్న పుస్తకంతోపాటు, వీడియో గైడ్ కూడా వెబ్‌సైట్‌లో రెడీగా ఉంటుంది. పైగా ప్యాకేజింగ్ నుంచి విగ్రహం వరకు అంతా ప్రకృతికి నష్టం లేకుండా పర్యావరణహితంగా ఉంటుంది. ధర కేవలం రూ.1500 మాత్రమే!

# పండగకు రైలు టికెట్ బుక్ చేస్తున్నారా? ఈ చిన్న రూల్‌తో జాగ్రత్త!



**పండుగ సీజన్ ప్రారంభమవుతోంది. అప్పడే అందరూ ప్రయాణాలు ప్లాన్ చేసుకునే పనిలో ఉంటారు. ఎక్కువ మంది రైలు ప్రయాణాలను ఎంచుకుంటారు. ఇందులో టికెట్ బుకింగ్ అనేది మొదటి పని. అయితే ఆన్ లైన్ లో రైలు టికెట్లు బుక్ చేసేటప్పుడు తమ బోర్డింగ్, డెస్టినేషన్ పాయింట్లను నమోదు చేసే విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి. చాలా మంది ప్రయాణికులు తాము రైలు ఎక్కే స్టేషన్‌ను పొరపాటుగా నమోదు చేస్తుంటారు. అలాంటి వారు బోర్డింగ్ పాయింట్ మార్చుకోవాల్సి ఉంటుంది.**

ఉదాహరణకు, గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాద్ నుండి విశాఖపట్నంకు వెళ్లాలనుకునే ప్రయాణికులు అనుకోకుండా హైదరాబాద్ దక్కన్‌కి బదులుగా సికింద్రాబాద్ నుండి ప్రయాణాన్ని బుక్ చేసుకోవచ్చు. ఇలాంటి సందర్భాల్లో వీలైనంత త్వరగా బోర్డింగ్ పాయింట్ మార్చుకోవాల్సి ఉంటుంది. లేనిపక్షంలో హైదరాబాద్ దక్కన్ స్టేషన్ నుంచి రైలు ఎక్కేందుకు ప్రయాణికులను అనుమతించకపోవచ్చు.

**బోర్డింగ్ స్టేషన్ రూల్స్ మార్పు**
భారతీయ రైల్వే ప్రకారం, ప్రయాణికులు ఏదైనా మార్పులు చేయడానికి ముందు బోర్డింగ్ స్టేషన్ మార్పులకు సంబంధించిన నిబంధనల గురించి తెలుసుకోవాలి.

రైలు బయలుదేరిన 24 గంటల్లో బోర్డింగ్ స్టేషన్ మారితే, సాధారణ పరిస్థితుల్లో రీఫండ్ అనుమతించరు. అయితే, రైలు రద్దు, కోచ్ అటాచ్ చేయకపోవడం, రైలును మూడు గంటలకు మించి ఆలస్యంగా నడపడం వంటి అసాధారణ పరిస్థితుల్లో సాధారణ రీఫండ్ నిబంధనలు వర్తిస్తాయి.

ప్రయాణికులు బోర్డింగ్ స్టేషన్‌ను మార్చినట్లయితే, వారు అసలు బోర్డింగ్ స్టేషన్ నుండి రైలు ఎక్కే అన్ని హక్కులను కోల్పోతారు. ప్రయాణానికి సరైన అధికారం లేకుండా ప్రయాణిస్తే ఒరిజినల్ బోర్డింగ్ స్టేషన్ నుంచి మారిన బోర్డింగ్ స్టేషన్ వరకు ప్రయాణికులు పెనాల్టీతో పాటు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది.
ఒకసారి టికెట్ సీజ్ చేస్తే బోర్డింగ్ స్టేషన్ మార్పును అనుమతించరు.
వికల్ప్ ఆప్షన్ ఉన్న పీఎన్ఆర్‌కు బోర్డింగ్ స్టేషన్ మార్పునకు అవకాశం ఉండదు.
ఐటికెట్‌కు ఆన్ లైన్ బోర్డింగ్ స్టేషన్ మార్పు ఉండదు.
కరెంట్ బుకింగ్ టికెట్‌కు బోర్డింగ్ స్టేషన్ మార్పు వీలు కాదు.
బుకింగ్ సమయంలో బోర్డింగ్ స్టేషన్‌ను ఇదివరకే






## బయోఫార్మా రంగంలో భారత్: 2030 నాటికి..

అంతర్జాతీయంగా తమ కార్యకలాపాలకు సంబంధించి అత్యంత వేగంగా ఎదుగుతున్న కీలక మార్కెట్లలో భారత్ కూడా ఒకటని థర్మో ఫిషర్ సైంటిఫిక్ ప్రెసిడెంట్ టోనీ యాక్సియారిటో తెలిపారు. దేశీయంగా 2024లో 8.1 బిలియన్ డాలర్లుగా ఉన్న బయోఫార్మా రంగం 2030 నాటికి 15.9 బిలియన్ డాలర్లకు వృద్ధి చెందనుందని బయోఫార్మా సదస్సు 2025లో పాల్గొన్న సందర్భంగా చెప్పారు. ఈ నేపథ్యంలో తాము గణనీయంగా ఇన్వెస్ట్ చేస్తున్నట్లు వివరించారు. హైదరాబాద్‌లోని జీనోమ్ వేలీలో తలపెట్టిన బయోప్రాసెస్ డిజైన్ సెంటర్, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఈ ఏడాది ఆఖరు నాటికి అందుబాటులోకి వస్తాయని టోనీ చెప్పారు. భారత బయోఫార్మా పరిశ్రమ ప్రస్తుతం అధునాతన టెక్నాలజీలు, నిపుణులపరంగా ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించేందుకు ఇవి తోడ్పడగలవని ఆయన వివరించారు.

# అనిల్ అంబానీ 'డబుల్ ఫ్రాడ్'! మీద పడిన మరో బ్యాంక్




పారిశ్రామికవేత్త అనిల్ అంబానీని చిక్కులు వెంటాడుతున్నాయి. రిలయన్స్ కమ్యూనికేషన్స్ ఖాతాలను "ఫ్రాడ్"గా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించిన కొన్ని రోజులకే తాజాగా బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా ప్రమోటర్ అనిల్ అంబానీ, రిలయన్స్ కమ్యూనికేషన్స్, రిలయన్స్ టెలికాం రుణ ఖాతాలను మోసపూరితమైనవిగా వర్గీకరించింది.
రుణాలను దారి మళ్లించారని, మంజూరు నిబంధనలను ఉల్లంఘించారని, అంబానీతో పాటు కంపెనీలతో సంబంధం ఉన్న పలువురు వ్యక్తుల పేర్లను తన నోటీసులో పేర్కొన్నట్లు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో బ్యాంక్ పేర్కొంది. కాగా 2025 ఆగస్టు 22న ప్రభుత్వ రంగ సంస్థ బీఓఐ నుంచి తమకు లేఖ అందిందని ఆర్‌కామ్ అదే రోజున తెలిపింది. రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్, అనిల్ ధీరూభాయ్ అంబానీ, మంజరి ఆషిక్ కక్కర్ ల రుణ ఖాతాలను రూ.724.78 కోట్లకు మోసంగా ట్యాగ్ చేసినట్లు బ్యాంక్ తన నోటీసులో పేర్కొంది.
తమ అనుబంధ సంస్థ రిలయన్స్ టెలికాం లిమిటెడ్ (ఆర్టీఎల్)కు కూడా బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి లేఖ వచ్చిందని రిలయన్స్ కమ్యూనికేషన్స్ తన ఫైలింగ్‌లో వెల్లడించింది. దీని ప్రకారం.. ఆర్టీఎల్, గ్రేస్ థామస్ (ఆర్టీఎల్ మాజీ డైరెక్టర్, ప్రస్తుత కంపెనీ డైరెక్టర్), మరికొందరి రుణ ఖాతాలను 'ఫ్రాడ్'గా వర్గీకరించాలని బ్యాంక్ నిర్ణయించింది.
బ్యాంకింగ్ నిబంధనల ప్రకారం.. ఒక రుణ ఖాతాను మోసపూరితమైనదిగా ప్రకటించిన తర్వాత, క్రిమినల్ చర్యల కోసం దానిని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలకు పంపాలి. రుణగ్రహీత వచ్చే ఐదేళ్ల వరకు బ్యాంకులు లేదా ఇతర నియంత్రిత సంస్థల నుండి కొత్త రుణాలు తీసుకోకుండా నిషేధం ఉంటుంది.

**ఇప్పటికే ఎస్‌బీఐ..**
రుణ నిబంధనలను ఉల్లంఘించి ఆర్ కామ్ బ్యాంకు నిధులను దుర్వినియోగం చేసిందని ఆరోపిస్తూ గత జూన్ లో స్టేట్ ఎస్‌బీఐ కూడా ఇలాంటి చర్య తీసుకుంది. ఎస్‌బీఐ ఫిర్యాదు మేరకు ఆర్‌కామ్‌కు సంబంధించిన కార్యాలయాలతో పాటు అనిల్ అంబానీ నివాసంలో సీబీఐ సోదాలు నిర్వహించింది. రిలయన్స్ కమ్యూనికేషన్స్, అనిల్ అంబానీ అక్రమాలకు పాల్పడ్డారని, రూ.2,929.05 కోట్ల నష్టం వాటిల్లిందని ఎస్‌బీఐ పేర్కొనడంతో కేసు నమోదు చేసినట్లు సీబీఐ ధృవీకరించింది. అయితే ఈ ఆరోపణలను అనిల్ అంబానీ తన ప్రతినిధి ద్వారా ఖండించారు.



## అమెరికాలో ఇండియా సరుకులు.. చుక్కలు చూపిస్తున్నాయ్..

అమెరికాలో భారతీయ తినుబండారాలు, నిత్యావసర సరుకుల ధరలు అక్కడి కొనుగోలుదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. భారత్‌లో తక్కువ ధరకు లభించే అవే వస్తువులు అమెరికాలో పదుల రెట్లు అధికంగా వెచ్చించి కొనాల్సి వస్తోంది. ఓ స్టోర్‌లో ఏ వస్తువుల ధరలు ఏ స్థాయిలో ఉన్నాయో చూపిస్తూ ఓ భారతీయ యువకుడు పెట్టిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.
అమెరికాలోని డల్లాస్‌లో ఉన్న ఓ వాల్‌మార్ట్ స్టోర్‌లో అందుబాటులో ఉన్న భారతీయ ఆహార ఉత్పత్తులను, వాటి ధరలను చూపిస్తూ రజత్ అనే ఓ భారతీయుడు వీడియో తీసి ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టాడు. రాయల్ లెంటిల్స్, హల్దీరామ్ స్నాక్స్, పార్లే బిస్కెట్లు, వివిధ మసాలా దినుసులు, సాస్‌లు వంటి ప్రసిద్ధ వస్తువుల రేట్లు ఎలా ఉన్నాయో ఈ వీడియోలో రజత్ వివరించారు.డల్లాస్‌లో భారతీయులు అధిక సంఖ్యలో నివసిస్తుంటారు. అందుకే ఆ స్టోర్‌లో భారతీయ ఉత్పత్తులను పెద్ద మొత్తంలో అందుబాటులో ఉంచుతారని రజత్ చెప్పారు. పప్పు, నామ్కీన్, బిస్కెట్ల వంటి వస్తువుల ధరలు 4 డాలర్ల నుండి 4.5 డాలర్ల వరకు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.
ఈ వీడియో చూసిన యూజర్లు వస్తువుల ధరలు చూసి నోరెళ్లబెట్టారు. ఇండియాలో వాటి ధరలు.. అమెరికాలోని ఆ స్టోర్‌లో వాటి రేట్లు తెలుసుకుని వామ్మో అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ కామెంట్లు పెట్టారు. ఓ యూజర్‌రైతే 'హైడ్ అండ్ సీక్ బిస్కెట్లు 4 డాలర్లా? అంటే రూ.320. అది ఇండియాలో రూ.20 లకే వస్తుంది' అంటూ కామెంట్ చేశారు.

# ఎగుమతులు పెంచుతాం

**'ఆపరేషన్ సింధూర్' విజయవంతంతో భారత్ ఉత్పత్తి చేస్తున్న క్షిపణులపై ఇతర దేశాలు ఆసక్తి చూపిస్తున్నాయి. అందువల్ల మిధాని అధిక ఎగుమతులు సాధించగలుగుతుంది. భవిష్యత్తు అవకాశాలకు తగ్గట్టుగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నాం. ఆటోమేషన్ కోసం ప్రణాళిక రూపొందించాం. విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న మిశ్రమ లోహాలను సొంతంగా ఇక్కడే తయారు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం' అని రక్షణ రంగ సంస్థ మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్ (మిధాని) సీఎండీ ఎస్.వి.ఎస్.నారాయణమూర్తి తెలిపారు. మిధాని భవిష్యత్తు వ్యూహాలు, విస్తరణ ప్రణాళికలపై ఆయన 'ఈనాడు'తో మాట్లాడారు.**

**రెండు మూడేళ్లలో మిధాని పనితీరు ఎలా ఉండబోతోంది?**
202425లో టర్నోవర్ రూ.1074 కోట్లు. పన్నుల అనంతరం లాభం రూ.110 కోట్లు. భవిష్యత్‌లో కూడా అభివృద్ధి దిశగా అడుగులు వేసేలా ప్రణాళికలు వేసుకున్నాం. మనదేశం పలు ప్రతిష్ఠాత్మక, వ్యూహాత్మక కొత్త ప్రాజెక్టులు చేపడుతోంది. ఇస్రో నుంచి చంద్రయాన్ 4, అంతరిక్ష కేంద్రం ఏర్పాటు, వీనస్ మిషన్ ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. వీటికి కావాల్సిన లోహాలను ఉత్పత్తి చేస్తున్నాం. సరికొత్త లోహాలనూ దిగుమతి చేసుకునే అవసరం లేకుండా సొంతంగా తయారీ చేపట్టాం.

**ఇండో, పాక్ ఘర్షణల అనంతరం ఎగుమతుల అంచనాలు ఎలా మారాయి?**
ఆపరేషన్ సింధూర్‌లో ఆకాశ్, బ్రహ్మోస్ క్షిపణులు కీలక పాత్ర పోషించాయి. భారత్ సొంతంగా క్షిపణులను అభివృద్ధి చేయగలదనే విశ్వాసం ప్రపంచ దేశాల్లో వచ్చింది. చాలా దేశాలు మన క్షిపణులపై ఆసక్తి చూపిస్తున్నాయి. వాటి తయారీలో ఉపయోగించింది మిధాని ఉత్పత్తులు కాబట్టి, క్షిపణులకు వచ్చిన ఆర్డర్లను బట్టి, మాకూ వృద్ధి ఉంటుంది.

**సొంతంగా కొత్త లోహాలు అభివృద్ధి చేస్తున్నారా?**
మిధాని ఉత్పత్తుల్లో 500 రకాల మెటీరియల్స్ ఉన్నాయి. ఇందులో 100 ఏరోనాటికల్ రంగంలో వినియోగిస్తారు. ఇంత వైవిధ్యమైన ఉత్పత్తులున్న మరో కంపెనీ ప్రపంచంలోనే మీకు కన్పించదు. అంతరిక్ష ప్రయోగాలు, అణు ఇంధన రంగం, డీఆర్‌డీఓ వరకు ఏ మెటీరియల్ అడిగినా ఉత్పత్తి చేస్తాం. బలమైన ఆర్ అండ్ డీ మిధానికి ఉంది. ఎన్‌టీపీసీ, బీహెచ్‌ఈఎల్‌తో కలిసి కొత్తగా ఇండియన్ హై టెంపరేచర్ అలాయ్(ఐహెచ్‌టీఏ) వంటి కొత్త మెటీరియల్స్ తయారు చేశాం. 760 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలోనూ కొన్నేళ్లు అవి పనిచేస్తాయి.

**మారుతున్న పరిస్థితులకు మిధాని ఎలా సన్నద్ధం కాబోతుంది?**
భవిష్యత్తులో వచ్చే ఆర్డర్లకు తగ్గట్టుగా విస్తరణ ప్రణాళికలు ఉన్నాయి. ఇప్పుడున్న యంత్రాల స్థానంలో కొత్తవి తీసుకురాబోతున్నాం. ఆటోమేషన్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాం.

**మిధాని ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంటోంది. వాటిని అధిగమించే వ్యూహాలేంటి?**
పదేళ్ల క్రితం వరకు మాకు పోటీనే లేదు. ఇప్పుడు కొన్ని కంపెనీలు వచ్చాయి. మేం రీఫ్రాక్టరీ అల్లాయ్స్ తయారీపై దృష్టి పెట్టాం. అధిక ఉష్ణోగ్రత నిరోధకత, రసాయన జడత్వం కలిగిన నియోబియం, మాలిబ్డినం, టంగ్‌స్టన్ ఆధారిత మిశ్రమ లోహాలను భారత్‌లో ఏ కంపెనీ తయారు చేయడం లేదు. వీటిని అంతరిక్ష, రక్షణ రంగ పరిశోధనల్లో ఉపయోగిస్తారు. ఇప్పటివరకు దిగుమతి చేసుకుంటున్న వీటిని ప్రయోగాత్మకంగా ఉత్పత్తి చేస్తున్నాం.

**తేలికపాటి బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ల తయారీ ఏ దశలో ఉంది?**
ఉత్తరాదిలో రోహతక్‌లో మిధానికి మరో కేంద్రం ఉంది. అక్కడ బుల్లెట్ ప్రూఫ్ పరికరాలు వాహనాల తయారీ జరుగుతోంది. పోలీసులు, సైన్యం అవసరాలపై దృష్టిపెట్టాం. బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ల బరువు తగ్గించేందుకు ఆధునిక లోహాలతో పరిశోధనలు చేస్తున్నాం. సిరామిక్స్ వాడి, తక్కువ బరువు ఉండేలా జాకెట్లు తయారు చేస్తే మంచి మార్కెట్ ఉంది.'



**మీ టర్నోవర్‌లో ఎగుమతుల వాటా ఎంత? భవిష్యత్తులో ఎలా ఉండొచ్చు?**
గత ఏడాది ఎగుమతుల విలువ రూ.94 కోట్లు. మొత్తం టర్నోవర్‌లో ఇది దాదాపు 10%. భవిష్యత్తులో ఇది మరింతగా పెరగనుంది. ఎన్నో దేశాల కంపెనీలు మిశ్రమ లోహాల కోసం మా దగ్గరకు వస్తున్నాయి. స్పెషల్ గ్రేడ్ స్టీల్, సూపర్ అల్లాయ్, టైటానియం అల్లాయ్‌స్‌ని ప్రపంచంలో కొన్ని కంపెనీలే తయారు చేయగలవు. క్లిష్టమైన సాంకేతికత దీనికి కావాలి. ఈ విషయంలో మిధానికి 52 ఏళ్ల అనుభవం ఉన్నందున, మంచి ఎగుమతి ఆర్డర్లు వస్తాయని అంచనా.





# సుందరి పాత్రపై ట్రోల్స్.. స్పందించిన జాన్వీ కపూర్

జాన్వీ కపూర్ నటించిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ మూవీ 'పరమ్ సుందరి' . ఈ సినిమా ట్రైలర్ విడుదల అనంతరం జాన్వీపై నెట్టింట ట్రోల్స్ వచ్చాయి. ఉత్తరాదికి చెందిన ఆమెను మలయాళ యువతిగా చూపించడంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. కేరళ బ్యాక్‌డ్రాప్ చిత్రంలో నటించేందుకు మలయాళ హీరోయిన్స్ లేరా? అంటూ గాయని పవిత్రా మేనన్‌లాంటి వారు ప్రశ్నించారు. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో జాన్వీ వాటిపై స్పందించారు.

"అవును నేను మలయాళ అమ్మాయిని కాదు. మా అమ్మ (శ్రీదేవి) కూడా మలయాళీ కాదు. కానీ, కేరళ సంస్కృతి పట్ల నేనెప్పుడూ ఆసక్తి చూపిస్తా. ముఖ్యంగా మలయాళ సినిమాలకు నేను అభిమానిని. 'పరమ్ సుందరి'లో నేను మలయాళ అమ్మాయిగానే కాదు తమిళ అమ్మాయిగానూ కనిపిస్తా. ఇది వినోదాత్మక కథ. ఈ సినిమాలో భాగం కావడం ఆనందంగా ఉంది" అని జాన్వీ పేర్కొన్నారు.

కేరళ యువతి, దిల్లీ యువకుడి ప్రేమకథే ఈ 'పరమ్ సుందరి'. సిద్ధార్థ్ మల్హోత్రా హీరో. సుందరి దామోదరం పిళ్లైగా జాన్వీ, పరమ్ సచ్‌దేవ్‌గా సిద్ధార్థ్ నటించారు. తుషార్ జలోటా దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. "కేరళ.. మలయాళం మోహన్ లాల్, తమిళనాడు.. తమిళ్ రజనీకాంత్, ఆంధ్ర.. తెలుగు అల్లు అర్జున్, కర్ణాటక.. కన్నడ యష్" అంటూ జాన్వీ చెప్పిన డైలాగ్‌లు ట్రైలర్‌లో హైలైట్.

# అందుకే ఆ అవకాశం తిరస్కరించా: నటి శ్వాసిక

నటులెవరైనా ఓ పాత్రతో విశేష క్రేజ్ సొంతం చేసుకుంటే.. తదుపరి సినిమాల్లోనూ అలాంటి క్యారెక్టర్లే దక్కుతుంటాయి. 33 ఏళ్ల మలయాళ నటి శ్వాసిక పరిస్థితీ ఇదే. తమిళ సినిమా 'లబ్బర్ పందు'లో హీరోయిన్ తల్లిగా నటించి, అలరించింది. దీంతో చాలామంది దర్శకులు మదర్ రోల్స్ ఆఫర్ చేస్తున్నారని, తల్లిగా నటించే ఆసక్తి లేకే 'పెద్ది'ని తిరస్కరించానని శ్వాసిక ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. "ఒకవేళ 'పెద్ది'లో హీరోకు తల్లిగా నటిస్తే కెరీర్ ఎలా ఉంటుందో నాకు తెలియదు. ప్రస్తుతానికి అలాంటి రోల్స్ చేయాలని లేదు. భవిష్యత్తులో ఇలాంటి అవకాశం వస్తే ఆలోచిస్తా" అని పేర్కొంది.

శ్వాసిక తెలుగు ప్రేక్షకులకు పరిచయమే. జులైలో విడుదలైన నితిన్ 'తమ్ముడు' మూవీలో నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రతో ఆకట్టుకుంది. రామ్‌చరణ్ హీరోగా 'ఉప్పెన' దర్శకుడు బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న చిత్రమే 'పెద్ది'. క్రీడా నేపథ్య కథతో తెరకెక్కుతోంది. కన్నడ ప్రముఖ నటుడు శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్. వచ్చే ఏడాది మార్చి 27న ఈ సినిమా విడుదల



# క్రైమ్ థ్రిల్లర్.. 1980ల నేపథ్యం

సమంత తన కొత్త చిత్రం 'మా ఇంటి బంగారం'ను ప్రకటించి చాలా కాలమైంది. కానీ, చిత్రీకరణ విషయంలో ఇంత వరకు ఏ స్పష్టతా రాలేదు. అయితే ఇప్పడీ సినిమా దర్శకత్వ బాధ్యతల్ని నందిని రెడ్డి అందుకున్నట్లు తెలిసింది. 'ఓ బేబీ' విజయం తర్వాత వీళ్లిద్దరి కాంబోలో వస్తున్న కొత్త చిత్రమిది. త్వరలోనే దీనికోసం ఈ ఇరువురూ సెట్లోకి అడుగు పెట్టనున్నారు. ఇది 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో రూపొందనుందని సమాచారం. సామ్ ఇందులో మునుపెన్నడూ చూడని విభిన్నమైన పాత్రలో కనువిందు చేయనున్నట్లు తెలుస్తోంది. ఆమె పాత్ర యాక్షన్ కోణంలో సాగనున్నట్లు గతంలో విడుదలైన టైటిల్ లుక్‌తోనే స్పష్టత వచ్చేసింది. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.




# బాలకృష్ణకు దక్కిన అరుదైన గౌరవం

నందమూరి బాలకృష్ణ కు అరుదైన గౌరవం దక్కింది. హీరోగా 50 ఏళ్లకుపైగా నటిస్తున్నందుకు ఆయనకు గుర్తింపు అందింది. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో బాలయ్య చేరారు. గోల్డ్ ఎడిషన్‌లో ఆయన పేరును యూకే సంస్థ చేర్చింది. భారతీయ చలన చిత్ర చరిత్రలో ఈ అవార్డ్‌కు ఎంపికైన తొలి నటుడిగా రికార్డ్ క్రియేట్ చేశారు. 1974లో తాతమ్మకల చిత్రం ద్వారా ఆయన వెండితెరకు పరిచయం అయ్యారు. ఇదే ఏడాది బాలకృష్ణకు భారత ప్రభుత్వం దేశంలోనే అత్యున్నత మూడో పురస్కారం పద్మ భూషణ్ అవార్డుతో సత్కరించిన విషయం తెలిసిందే. తాజాగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో బాలయ్య చేరడంతో హైదరాబాద్‌లో ఈ నెల 30న ఆయన్ను సత్కరించనున్నారు.

# హీరోయిన్ సూపర్ హీరోగా చేస్తే.. 'లోక' ట్రైలర్ రిలీజ్

తెలుగు సినిమాతోనే హీరోయిన్ అయిన కల్యాణి ప్రియదర్శన్.. ఇప్పుడు పూర్తిగా మలయాళ ఇండస్ట్రీకే పరిమితమైంది. అక్కడే స్టార్ హీరోలతో కలిసి మూవీస్ చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పుడు ఈమె ప్రధాన పాత్రలో, 'ప్రేమలు' ఫేమ్ నస్లేన్ మరో కీ రోల్ చేసిన చిత్రం 'లోక'. తెలుగులో 'కొత్త లోక' పేరుతో రిలీజ్ చేస్తున్నారు. తాజాగా ట్రైలర్ విడుదల చేశారు.పూర్తిగా సూపర్ హీరో కాన్సెప్ట్ తో తీసిన మూవీ అని ట్రైలర్ చూస్తుంటేనే అర్థమవుతోంది. సాధారణంగా ఇలాంటివి హీరోలు చేస్తుంటారు. కానీ యంగ్ హీరోయిన్‌తో ఈ జానర్ సినిమా చేయడం విశేషం. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ దీన్ని నిర్మించాడు. డొమినిక్ అరుణ్ దర్శకుడు.






# మోహన్‌లాల్.. ఒరిజినల్ మూవీలో హీరోగా.. రీమేక్‌లో అతిథిగా!

బాలీవుడ్ హీరోలు అక్షయ్‌కుమార్ సైఫ్ అలీఖాన్ కలిసి నటిస్తున్న చిత్రంలో మలయాళ హీరో మోహన్‌లాల్ భాగం కానున్నారు. ఆ సినిమాలో అతిథి పాత్రలో సందడి చేయనున్నారు. అక్షయ్, సైఫ్ ప్రధాన పాత్రల్లో మలయాళ దర్శకుడు ప్రియదర్శన్ 'హైవాన్' సినిమాను శనివారం ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన పలు విషయాలు పంచుకున్నారు. ఈ మూవీలో మోహన్‌లాల్ అతిథిగా కనిపిస్తారని, ఆ రోల్ ఆడియన్స్‌ను సర్‌ప్రైజ్ చేస్తుందన్నారు. తొమ్మిదేళ్ల క్రితం ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన మలయాళ మూవీ 'ఒప్పం' రీమేక్‌గా 'హైవాన్' రూపొందుతోంది. స్క్రీన్‌ప్లే, డైలాగ్స్‌లో మార్పులు చేసి తెరకెక్కిస్తున్నట్టు దర్శకుడు చెప్పారు. ఇక ఒరిజినల్ మూవీలో హీరోగా చేసి.. రీమేక్‌లో అతిథి పాత్రలో మోహన్‌లాల్ కనిపించనుండటం విశేషం. మోహన్‌లాల్ హీరోగా తన వందో చిత్రం ప్లాన్ చేస్తున్నట్టు ప్రియదర్శన్ తెలిపారు. ఆ సినిమాని వచ్చే ఏడాది ప్రారంభించే అవకాశాలున్నాయన్నారు. ముంబయిలోనే 'హైవాన్'ను చిత్రీకరించాలనుకున్నా అనుమతి లభించకపోవడంతో కొచ్చిలో ప్రారంభించినట్టు తెలిపారు. మోహన్‌లాల్, సముద్రఖని ప్రధాన పాత్రల్లో తెరకెక్కించిన 'ఒప్పం' సినిమా షూటింగ్ చేసిన ప్రాంతంలోనే కొత్త సినిమాని చిత్రీకరించడం ఆనందంగా ఉందన్నారు. అక్షయ్‌కుమార్‌ని బాలీవుడ్ మోహన్‌లాల్‌గా పేర్కొన్నారు.



# ఇలవేనిల్–అర్జున్ పసిడి ధమాకా

**మిక్స్‌డ్‌లో భారత జోడీకి స్వర్ణం**
**ఆసియా షూటింగ్ చాంపియన్‌షిప్**

**షిమ్‌కెంట్ (కజకిస్తాన్):** ఆసియా షూటింగ్ చాంపియన్‌షిప్‌లో భారత మహిళా షూటర్ ఇలవేనిల్ వలారివన్ డబుల్ ధమాకా సాధించింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత విభాగంలో శుక్రవారం బంగారు పతకం చేజిక్కించుకున్న ఆమె మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లోనూ మరో పసిడి నెగ్గింది. తమిళనాడుకు చెందిన ఈ యువ షూటర్... శనివారం జరిగిన పోటీల్లో అర్జున్ బబుతాతో కలిసి స్వర్ణంపై గురిపెట్టింది. చైనీస్ జంట డింగ్‌కె లూ-జిన్ లూ పెంగ్‌తో పోటీ ఎదురైనప్పటికీ చివరకు భారత జోడీ 17-11తో విజేతగా నిలిచింది.
మొదట్లో చైనా జోడీ ఆధిక్యంలో నిలిచినప్పటికీ ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా ఇలవేనిల్-అర్జున్ ద్వయం లక్ష్యంపై గురి పెట్టడంలో సఫలమైంది. ఇటు తమిళ షూటర్ ఇలవేనిల్‌కు, అటు పంజాబ్ షూటర్ బబుతాకు ఇది రెండో స్వర్ణం కావడం విశేషం. పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ ఈవెంట్‌లో అర్జున్ బబుతా తొలి పసిడి పతకం నెగ్గాడు. రుద్రాం□□ పాటిల్, కిరణ్ జాదవ్, అర్జున్‌లతో కూడిన భారత బృందం విజేతగా నిలిచింది.
జూనియర్ ఈవెంట్‌లోనూ శాంభవి శ్రవణ్-నరేన్ ప్రణవ్ జంట బంగారం గెలుచుకుంది. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్ ఫైనల్లో భారత జంట 16-12తో చైనా జోడీపై విజయం సాధించింది. క్వాలిఫికేషన్‌లో చైనాకే చెందిన రెండు జట్లు 632.3 స్కోరు, 630 స్కోర్లతో శాంభవి- నరేన్ ప్రణవ్ (629.5) జోడీ కంటే ముందు వరుసలో నిలిచాయి. కానీ అసలైన పతకం రేసులో భారత ద్వయం పుంజుకుంది.

గురి తప్పని షాట్లతో స్వర్ణం చేజిక్కించుకుంది. భారత్‌కే చెందిన ఇషా తక్షలే-హిమాన్షు జోడీ (628.6 స్కోరు) క్వాలిఫికేషన్‌లో నాలుగో స్థానంలో నిలిచింది. జూనియర్ పోటీల్లో శాంభవికిది రెండో స్వర్ణం. మహిళల టీమ్ ఈవెంట్‌లో ఆమె హృదయశ్రీ, ఇషా అనిల్‌లతో కలిసి తొలిరోజే బంగారు పతకం గెలిచింది.



# ప్రజ్ఞానందకు మరో 'డ్రా'

**సెయింట్ లూయిస్ (అమెరికా):** సింక్‌ఫీల్డ్ కప్ గ్రాండ్ చెస్ టూర్ టోర్నీలో భారత గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద 'డ్రా'ల పరంపర కొనసాగుతోంది. శనివారం మాక్సిమి లాగ్రెవ్ (ఫ్రాన్స్)తో జరిగిన ఐదో రౌండ్ గేమ్‌ను ప్రజ్ఞానంద 26 ఎత్తుల్లో 'డ్రా' చేసుకున్నాడు. ఈ టోర్నీలో ప్రజ్ఞానందకు ఇది వరుసగా నాలుగో 'డ్రా'. ఇక ప్రపంచ చాంపియన్ దొమ్మరాజు గుకేశ్... జాన్ క్రిస్టాఫ్ డూడా (పోలాండ్)తో గేమ్‌ను 45 ఎత్తుల్లో 'డ్రా' చేసుకున్నాడు. సామ్ సెవియాన్ (అమెరికా), నొదిర్బెక్ అబ్దుసత్తరోవ్ (ఉజ్బెకిస్తాన్)... అరోనియన్ (అమెరికా), అలీరెజా ఫిరూజా (ఫ్రాన్స్) మధ్య మ్యాచ్‌లు కూడా 'డ్రా'గా ముగిశాయి.

మొత్తంగా శనివారం జరిగిన అన్నీ మ్యాచ్‌లు 'డ్రా'గానే ముగిశాయి. ఐదు రౌండ్లు ముగిసేసరికి ఫాబియానో కరువానా (అమెరికా) 3.5 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ప్రజ్ఞానంద, అరోనియన్ చెరో 3 పాయింట్లతో సంయుక్తంగా రెండో స్థానంలో ఉన్నారు. గుకేశ్, మాక్సిమి లాగ్రెవ్, వెస్లీ సో, అలిరెజా 2.5 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నారు. గ్రాండ్ చెస్ టూర్‌లో తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన ప్లేయర్లు ఫైనల్లో తలపడతారు.

# చాంపియన్ హరియాణా



**జాతీయ జూనియర్ హాకీ**

**జలంధర్:** జాతీయ జూనియర్ పురుషుల హాకీ చాంపియన్‌షిప్‌లో హరియాణా జట్టు విజేతగా నిలిచింది. శనివారం హోరాహోరీగా జరిగిన ఫైనల్లో హరియాణా 3-2తో ఒడిశా జట్టుపై గెలుపొందింది. తొలి క్వార్టర్‌లో ఇరు జట్ల ఆటగాళ్లు అదేపనిగా ప్రత్యర్థి గోల్‌పోస్ట్‌పై దాడులు చేసినప్పటికీ ఏ జట్టుకు ఫలితం దక్కలేదు. కానీ రెండో క్వార్టర్ మొదలవగానే ఒడిశా అందివచ్చిన అవకాశాల్ని ఒడిసిపట్టుకొని 2 నిమిషాల వ్యవధిలోనే రెండు గోల్స్ చేసింది.

దీపక్ ప్రధాన్ (17వ ని.), ప్రతాప్ టొప్పొ (19వ ని.) పెనాల్టీ కార్నర్లను గోల్స్‌గా మలిచారు. దీంతో ఒడిశా 2-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. మూడో క్వార్టర్‌లోనూ ఈ ఆధిక్యాన్ని కాపాడుకుంది. కానీ ఆఖరి క్వార్టర్ మ్యాచ్ ఫలితాన్నే తారుమారు చేసింది. హరియాణా ఆటగాళ్లు చిరాగ్ (50వ ని.), మరుసటి నిమిషంలోనే నితిన్ (51వ, 60వ ని.) స్కోరును 2-2తో సమం చేశారు.

ఈ దశలో మ్యాచ్ ఉత్కంఠరేకిత్తించగా ఆఖరి నిమిషంలో నితిన్ గోల్ చేసి హరియాణాను విజేతగా నిలిపాడు. కాంస్య పతకం కోసం జరిగిన పోరులో పంజాబ్ 4-3తో షూటౌట్‌లో ఉత్తర ప్రదేశ్‌పై విజయం సాధించింది.

# టీమిండియా వైపు మరోసారి దూసుకొస్తున్న పృథ్వీ షా.. వరుసగా రెండో మ్యాచ్‌లో..!

**తొలి టెస్ట్‌లోనే సెంచరీ చేసి భావి భారత తారగా కీర్తించబడిన పృథ్వీ షా.. కొద్ది కాలానికే ఫామ్ కోల్పోయి, ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొని, వివాదాల్లో తలదూర్చి భారత క్రికెట్ సర్కిల్స్ నుంచి కనుమరుగయ్యాడు.ఈ క్రమంలోనే తనకు గుర్తింపునిచ్చిన ముంబై రంజీ జట్టులో చోటు కోల్పోయాడు.**



ముంబై తరపున అవకాశాలు రాకపోవడంతో ఇటీవలే మకాంను మహారాష్ట్రకు మార్చిన షా.. కొత్త జట్టు తరపున పూర్వ వైభవాన్ని సాధించే పని మొదలుపెట్టాడు. ఈ క్రమంలో అరంగేట్రం మ్యాచ్‌లోనే (బుచ్చిబాబు టోర్నీలో ఛత్తీస్‌ఘడ్‌పై) సెంచరీ (140 బంతుల్లో 14 ఫోర్లు, సిక్సర్ సాయంతో 111) చేసిన షా.. వరుసగా రెండో మ్యాచ్‌లోనూ సత్తా చాటాడు.

తమిళనాడు క్రికెట్ అసోసియేషన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో 96 బంతుల్లో 9 సొగసైన బౌండరీల సాయంతో 66 పరుగులు చేశాడు. జట్టు మారాక ఆటతీరును కూడా మార్చుకున్న షా.. అద్భుత ఇన్నింగ్స్‌లతో ఆకట్టుకుంటూ మరోసారి టీమిండియా వైపు అడుగులు వేస్తున్నాడు.

ఛత్తీస్‌ఘడ్‌పై సెంచరీ తర్వాతే షాకు సీఎస్‌కే నుంచి పిలుపు వచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. షా ఈ టోర్నీలో ఇదే ప్రదర్శనను కొనసాగిస్తే.. సీఎస్‌కే కాకపోతే మరే ఐపీఎల్ ఫ్రాంచైజీ అయినా దక్కించుకోవచ్చు. షాకు ఐపీఎల్ ద్వారా టీమిండియా ఎంట్రీ ఈజీ అవుతుంది.

మ్యాచ్ విషయానికొస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్ల నష్టానికి 384 పరుగులు చేసింది. అనంతరం మహారాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో 228 పరుగులకే ఆలౌటైంది. పృథ్వీ షా రాణించడంతో మహారాష్ట్ర ఈ మాత్రం స్కోరైనా చేయగలిగింది. 160 పరుగుల ఆధిక్యంతో తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది.

# కొత్త పాత్రలో మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ

**భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ నాయకుడిగా, బీసీసీఐ అధ్యక్షుడిగా, మెంటార్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. ఇప్పుడు ప్రధాన కోచ్‌గానూ మారేందుకు సిద్ధమయ్యాడు. అదేంటి భారత ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ ఉన్నాడుగా.. ఎప్పుడు నిర్ణయం తీసుకున్నారని కంగారు పడొద్దు. గంగూలీని భారత కోచ్‌గా కాకుండా.. ఫ్రాంచైజీ టీమ్ కోచ్‌గా చూడబోతున్నాం. ఇప్పటికే ఆ నిర్ణయం కూడా తీసుకోవడం గమనార్హం.**



ఎస్‌ఏ 20.. భారత్‌లో ఐపీఎల్ ఎలానో దక్షిణాఫ్రికాలో బాగా పాపులర్ అవుతున్న లీగ్. ఇప్పటికే మూడు సీజన్లు ముగిశాయి. నాలుగో ఎడిషన్ కూడా సిద్ధమవుతోంది. ఇలాంటి సమయంలో ప్రిటోరియా క్యాపిటల్స్ జట్టుకు ప్రధాన కోచ్‌గా గంగూలీని నియమించుకుంది. "క్యాపిటల్స్ క్యాంప్‌లోకి వచ్చేందుకు ప్రిన్స్ సిద్ధం. గంగూలీని మా ప్రధాన కోచ్‌గా ప్రకటించడం గర్వకారణంగా భావిస్తున్నాం" అని ప్రిటోరియా పోస్టు పెట్టింది. ఇప్పటి వరకు ఆ పదవిలో జొనాథన్ ట్రాట్ ఉన్నాడు. అతడు వైదొలగడంతో గంగూలీకి అవకాశం వరించింది.

ఇంతకుముందు..
గంగూలీ ఇంతకుముందు లీగ్ క్రికెట్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు మెంటార్‌గా వ్యవహరించాడు. 2018 19లో డైరెక్టర్‌గానూ సేవలు అందించాడు. బీసీసీఐ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించే సమయంలో డైరెక్టర్‌గా వైదొలిగాడు. తొలిసారి ఇప్పుడు ప్రధాన కోచ్‌గా పనిచేయనున్నాడు. ఎస్‌ఏ20లీగ్ వేలం సెప్టెంబర్ 9న జరగనుంది. జట్టుకు సంబంధించిన నిర్ణయాల్లో అతడు కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది.

# సౌతాఫ్రికాతో మూడో వన్డే..

# చరిత్ర సృష్టించిన ఆసీస్ యువ బౌలర్



**మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా సౌతాఫ్రికాతో జరిగిన చివరి వన్డేలో ఆస్ట్రేలియా యువ స్పిన్నర్ కూపర్ కన్నోలీ చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో ఐదు వికెట్ల ప్రదర్శన నమోదు చేసిన అతడు.. ఆసీస్ తరఫున ఐదు వికెట్ల ఘనత సాధించిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు నెలకొల్పాడు.**

కన్నోలీ కేవలం 22 ఏళ్ల 2 రోజుల వయసులో ఈ ఘనత సాధించాడు. ఈ రికార్డు సాధించే క్రమంలో కన్నోలీ మాజీ ఫాస్ట్ బౌలర్ క్రెయిగ్ మెక్‌డెర్మాట్, ప్రస్తుత స్పీడ్‌స్టర్ మిచెల్ స్టార్క్‌లను వెనక్కు నెట్టాడు.

మెక్‌డెర్మాట్ 22 ఏళ్ల 204 రోజుల వయసులో (1987) వన్డేల్లో ఐదు వికెట్ల ఘనత సాధించగా.. స్టార్క్ 22 ఏళ్ల 211 రోజుల వయసులో (2012) ఈ ఘనత సాధించాడు.

ఈ ఐదు వికెట్ల ప్రదర్శనలతో కన్నోలీ మరో రికార్డు కూడా సాధించాడు. మైఖేల్ క్లార్క్ తర్వాత ఆసీస్ తరఫున వన్డేల్లో ఐదు వికెట్ల ప్రదర్శన నమోదు చేసిన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌గా రికార్డుల్లోకెక్కాడు. మైఖేల్ క్లార్క్ 2004లో శ్రీలంకతో జరిగిన వన్డేలో 35 పరుగులకు ఐదు వికెట్లు తీశాడు.

మ్యాచ్ విషయానికొస్తే.. కన్నోలీ ఐదు వికెట్ల ప్రదర్శనతో చెలరేగడంతో ఆసీస్ సౌతాఫ్రికాను 276 పరుగుల భారీ తేడాతో చిత్తు చేసింది. 432 పరుగుల అతి భారీ లక్ష్య ఛేదనలో కన్నోలీతో పాటు (60225), జేవియర్ బార్ట్‌లెట్ (60452), సీన్ అబాట్ (40272), ఆడమ్ జంపా (4.51311) సత్తా చాటడంతో సౌతాఫ్రికా 155 పరుగులకే ఆలౌటై, ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. సౌతాఫ్రికా ఇన్నింగ్స్‌లో డెవాల్డ్ బ్రెవిస్ (49) టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

అంతకుముందు టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్.. ట్రవిస్ హెడ్ (142), మిచెల్ మార్ష్ (100), గ్రీన్ (118 నాటౌట్) సెంచరీలతో కదంతొక్కడంతో నిర్ణీత 50 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 431 పరుగులు చేసింది. అలెక్స్ క్యారీ (50 నాటౌట్) అర్ధ సెంచరీతో రాణించాడు.

ఈ గెలుపుతో ఆసీస్ ఇదివరకే కోల్పోయిన సిరీస్‌లో సౌతాఫ్రికా ఆధిక్యాన్ని 12కు తగ్గించింది. తొలి రెండు వన్డేల్లో సౌతాఫ్రికా గెలుపొందిన విషయం తెలిసిందే.